మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
1
నవతెలంగాణ
గురువారం 27 జులై 2023



గుంతలతో చింత

నవతెలంగాణ-న్యాల్‌కల్

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఖలీల్‌పూర్, రేజింతల్, ఎల్గోయి మూడు గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు రోడ్డుపైనే ముళ్ళపొదలు ఉన్నాయని.. మూలమలుపుల వద్ద కనీసం సూచిక బోర్డు కూడా లేక పోవడంతో వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఈ రోడ్డు గుండానే వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడున్న పలు ఆలయాలకు భక్తులు వస్తుంటారు. పూర్తిగా గుంతల్లో నీటితో నిండి ప్రమాదకరంగా ఉన్న ఈ రోడ్లను చూసి సందర్శకులు జంకుతున్నారు. అలాగే రేజింతల్-ఎల్గోయి రోడ్డు మధ్యలో కల్వర్టు పై నుంచి వరద నీరు పోతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్లను బాగు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. 11 కిలోమీటర్ల మేర రోడ్డు మంజూరైందని ఆర్‌అండ్‌బి ఏఈ సంధ్యారాణి తెలిపారు. వర్షాలు తగ్గగానే పనులు ప్రారంభిస్తామన్నారు. కల్వర్టు కోసం ఉన్నతాధికారులకు సమాచారం అందించామన్నారు.

చెరువును తలపిస్తున్న చేర్యాల బస్టాండ్

నవతెలంగాణ-చేర్యాల



ఎడతెరిపి లేకుండా గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు సిద్ధిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ పూర్తిగా నీటితో నిండిపోయి చెరువును తలపిస్తుంది. బస్టాండ్ ఆవరణలో ఎక్కడికక్కడ గుంతలలో చెత్తా చెదారం చేరి వర్షాలకు చెత్త మొత్తం మురిగి కంపు కొడుతుంది. బస్టాండ్ లోకి చేరిన వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు ఎలాంటి కాలువ లేకపోవడంతో నీరు అక్కడే గత వారం రోజుల నుండి నిలిచిపోయి ఉన్నా మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు చేపట్టకుండా తమకేమీ సంబంధం లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో బస్టాండ్ ఆవరణ చుట్టు నామమాత్రంగా పనులు చేస్తూ మున్సిపల్ అధికారులు అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

విద్యుద్ఘాతంతో మృతిచెందిన దంపతుల కుటుంబాన్ని ఆదుకుంటాం

నవతెలంగాణ-ఝరాసంగం



మండల పరిధిలోని బిడెకన్న గ్రామానికి చెందిన ముక్కనగారి దేవదాస్, మరియమ్మ దంపతులు ప్రమదవశాత్తూ విద్యుద్ఘాతంతో మంగళవారం మతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం బిడెకన్న గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో ఢిల్లీ వసంత్ బృందం పాల్గొన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. మంత్రి హరీశ్ రావు, ఎంపీ బి.బి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మెన్ యం. శివకుమార్, కార్పొరేషన్ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, జిల్లా, మండల, గ్రామల బీఆర్ఎస్ నాయకులు సహకారంతో బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని అందుకు తనవంతు కషి చేస్తామని ఢిల్లీ వసంత్ తెలిపారు. వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీపీ కటికే దేవదాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు శంకర్ పాటిల్, నాయకులు నరేష్, బరుర్ దత్త్రాత్రి ముదిరాజ్, రాజు, డేవిడ్, దినేష్, స్టీవెన్ సన్ పాల్గొన్నారు.

భూంపల్లి ఎస్ఐ గంగరాజు దుబ్బాకకు బదిలీ

నవ తెలంగాణ-దుబ్బాక



భూంపల్లి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వి.గంగరాజును దుబ్బాక పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తున్నట్లు బుధవారం సిద్దిపేట సీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుత దుబ్బాక ఎస్ఐ బత్తుల మహేందర్ ఇటీవలే సీఐగా పదోన్నతి పొందారు. ఆయన స్థానంలో ఎస్ఐ గంగరాజును నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లు

నవ తెలంగాణ కొండపాక

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో 15 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్టు తహసిల్దార్ రామేశ్వర్ తెలిపారు. వర్షాలు మరో రెండు రోజులు ఉన్నందున శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఫారెస్ట్ అనుమతుల్లేని కార్ఖానా సీజ్

నవ తెలంగాణ-దుబ్బాక



అటవీ శాఖ అనుమతుల్లే కుండా నిర్వహిస్తున్న ఓ ఖర్కా నాను సీజ్ చేసినట్లు దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత తెలిపారు. డీఆర్ఓ నిలేందర్ రావు, బీట్ ఆఫీసర్లు శ్రీకాంత్, రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పురపాలిక పరిధిలోని చేర్వాపూర్ వార్డుకు చెందిన దుంపెట స్వామి దుబ్బాక పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఓ ఇంటిని అద్దెకు తీసుకుని ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రైవేటుగా బీడీ కార్ఖానా నిర్వహిస్తున్నాడు. ఇల్లీగల్‌గా నడుపుతున్న కార్ఖా నాను బుధవారం తనిఖీ చేశారు. అందులోని '3 తునికి ఆకు డాగుల' సంచులతో పాటు ఖర్కానాను సీజ్ చేయడం జరిగిందన్నారు. కార్కాన నిర్వాహకుడి పై కేసు నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించామన్నారు.

సమాన పనికి సమాన వేతనం

నవతెలంగాణ రాయపోల్



సర్వ శిక్ష అభియాన్ విభాగాల్లో పనిచేస్తున్న అందరు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని విద్యాశాఖ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుండిగల్ యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా కమిటీని బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుండిగల్ యాదగిరి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సర్వ శిక్ష అభియాన్ విభాగాలలో సిఆర్పిలు, కంప్యూటర్ ఆపరేటర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పని చేస్తున్నారని, వారందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం సమానంగా ఇవ్వడంలేదని అన్నారు. అలాగే సిద్దిపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జె .బాలకిషన్, ప్రధాన కార్యదర్శి డి. నవీన్ కుమార్, మహిళా అధ్యక్షురాలు ఎల్. వరలక్ష్మి, ఉపాధ్యక్షులు బి. రఘురామ్, పి.రాజ్యలక్ష్మి, ఎం. యాదగిరి, సహాయ కార్యదర్శిగా టి.రాజు, కే.సద్గుణ, ప్రచార కార్యదర్శి ఎల్.రమేష్, కోశాధికారిగా కరుణాకర్, ముఖ్య సలహాదారులు తోట వెంకటరెడ్డి, ఎం.అశోక్, కార్యవర్గ సభ్యులు శేఖర్, స్వామి, దయానంద్, క్రాంతి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎస్ ఎస్ ఏ అన్ని విభాగాలలో పని చేస్తున్నటువంటి వారికి సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని కలెక్టర్, డీఈఓలకు వినతి పత్రం అందజేయడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

మహిళా సంక్షేమానికి సీఎం కృషి


నవతెలంగాణ- గజ్వేల్



మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి శ్యాం మనోహర్ అన్నారు. బుధవారం ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న ప్రతి పథకం మహిళల పేరిట ప్రకటించారన్నారు. ఆసరా పింఛన్లు, కెసిఆర్ కిట్టు, షాదీ ముబారక్ ,కళ్యాణ లక్ష్మి రైతు బంధువు, రైతు బీమా రైతుల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎరువులు కావాలంటే ఫర్టిలైజర్ కావాలంటే చెప్పులు, తువ్వాలను వరుసలో పెట్టిన సంఘటనలు రేవంత్ రెడ్డికి తెలవదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని చెప్పారు.

దుర్గమ్మ దేవాలయానికి రూ.51 వేల విరాళం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



సామాజిక సేవలో తన వంతు బాధ్యతగా తోచిన సహా యాన్ని అందజేస్తున్నని డీసీసీటీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామస్తులు అంజిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని దుర్గమ్మ దేవాల యం నిర్మాణం కోసం విరాళం ఇవ్వాలని కోరారు. వెంటనే వారి కోరిక మేరకు రూ.51 వేలు ఆర్థిక సహాయం అందజేసి దైవ భక్తి చాటుకున్నారు. అక్కారం గోదాముల ఇంచార్జ్ బి ఆర్ ఎస్ నాయకులు సి.హెచ్. రాజేశ్వర్ రావు, అక్కారం సర్పంచ్ బాలచంద్రం, హమాలీ సంఘం అధ్యక్షులు ఎం. చంద్రం, నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాజు, మల్లేశం, రాజు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు రెడ్‌కార్పెట్

- అన్ని అవకాశాలున్న సిద్దిపేట జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి
- సిద్ధిపేట పట్టణంలో ప్రభుత్వ లా కళాశాల ఏర్పాటు చేయాలి
- ముగిసిన ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర



నవ తెలంగాణ - సిద్దిపేట

అన్ని అవకాశాలున్న సిద్ధిపేట జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ హామీలు నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 18న చేర్యాలలో చేపట్టిన సైకిల్‌యాత్ర బుధవారం సిద్ధిపేటకు చేరుకుని, ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీల పెంపు స్వాగతిస్తున్నామని, ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేసి ప్రైవేట్ కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేసి వెల్‌కమ్ చెబుతోందన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతున్నదన్నారు. కనీసం అకాడమీకు ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్న విద్యారంగంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా అనేక సమస్యల వలయంలో చదువుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికల పట్ల ఉన్న శ్రద్ధ కనీసం విద్యారంగంపై లేకపోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. గజ్వేల్ మోడల్ హబ్ మాదిరి అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులకు తాగడానికి మంచినీరు, మూత్రశాల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేని పరిస్థితి నెలకొందన్నారు. మెస్‌చార్జీలు పెంచినట్టు ప్రకటించిన జీవోను ప్రకటించకపోవడం దేనికి సంకేతమని మండిపడ్డారు. పేద విద్యార్థులంటే రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న చూపని, కస్తూర్బా గాంధీ పాఠశాలలో అనేక సమస్యలున్న జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని, వాటికి పక్క భవనాలు నిర్మించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చలర్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని తెలిపారు. దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. రెండు జతల యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు తక్షణమే అందించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. స్వీపర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న రూ.5350 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్య దూరమవుతున్నారని తెలిపారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. సైకిల్ యాత్రలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులను పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్, ఆముదాల రంజిత్ రెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శి నాచారం శేఖర్, సంతోషి, జిల్లా నాయకులు భరత్, భాస్కర్, ప్రశాంత్, ప్రవీణ్ మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలో కేంద్ర ప్రభుత్వం విఫలం





నవ తెలంగాణ - సిద్దిపేట

మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, శ్రామిక మహిళ కన్వీనర్ దాసరి కళావతి లు అన్నారు. బుధవారం పట్టణంలో ఐద్వా, ఎస్ఎఫ్ఐ, శ్రామిక మహిళ ఆధ్వర్యంలో కేంద్రంలో మణిపూర్‌లో జరుగుతున్న ఘటనకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా గిరిజనులపై దాడులు చేసిన వారిని శిక్షించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివిధ సంఘాల నాయకులు ప్రశాంత్, ఎల్లయ్య రవికుమార్, శిరీష, అనిత, యాదమ్మ పాల్గొన్నారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని, మతాలు, కులాల పేరుతో ప్రజలను విడదీసే విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ పిలుపునిచ్చారు. సీపీఎం సిద్దిపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర అధ్యక్షతన జరిగింది, సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బండారు రవికుమార్ మాట్లాడుతూ దేశంలో మత విభజనలు తీసుకువచ్చి లౌకికతత్వానికి ముప్పు వాటిల్లే విధంగా మతోన్మాద శక్తులు, ప్రజల మధ్య అనైక్యతను సృష్టిస్తున్నారన్నారు. యూసీసీ లాంటి చట్టాలను తీసుకువచ్చి ఉమ్మడి పౌరస్మృతి అమలు చేయడం సాధ్యం కాదని తెలిపారు. మణిపూర్లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిని హత్య చేయడం అత్యంత పాశివికమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. కొండ ప్రాంతాల్లో ఉంటున్న గిరిజనుల భూములను లాక్కోవడానికి, భూగర్భ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి నరమేధం సాగిస్తున్నారని అన్నారు. ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించి దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు జరుగుతుంటే అక్కడి బీజేపీ ప్రభుత్వం కొన్ని నెలలుగా ఇంటర్నెట్ కట్ చేసి ప్రజలకు బయటి ప్రపంచానికి సంబంధం లేకుండా చేయడం సిగ్గు చేటన్నారు. ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ మణిపూర్ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన మహిళలపై అత్యాచారం చేసి హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని, గిరిజనుల హక్కులు కాపాడబడాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు సమైక్యత, సమగ్రత కోసం మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, దాసరి కళావతి, సందబోయిన ఎల్లయ్య, గొడ్డు బర్ల భాస్కర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చొప్పరి రవికుమార్, సింగిరెడ్డి నవీన, సనాది భాస్కర్, దాసరి ప్రశాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు



మణిపూర్ ఘటనపై కేంద్రం దృష్టి సారించి ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని, అక్కడి సీఎంను బర్తరఫ్ చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ మాదిగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ ఘటనపై వెంటనే స్పందించి కేంద్ర బలగాలతో దాడులు దౌర్జన్యాలను అదుపులోకి తీసుకోవాలన్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీర్ సింగును పదవి నుండి తొలగించాలని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం-5,6 లో షెడ్యూల్లో ఆదివాసులకు ప్రత్యేకమైన చట్టాలు ఉన్నప్పటికీ ఆదివాసి మహిళలపై గత రెండు నెలలుగా మణిపూర్ లో జరుగుతున్న దాడులకు సంబంధించిన దుండగులను గుర్తించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు పూర్తిగా రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ మహిళల పట్ల చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తులను దేశద్రోహులుగా గుర్తించి వారికి కఠినమైన శిక్షలు వేయాలని కోరారు. దేశంలో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కబ్జాకు గురైన బతుకమ్మ చెరువు

- చెరువును మట్టితో నింపిన వైనం
- చెరువులో పోసిన మట్టిని తొలగించాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

నవతెలంగాణ జగదేవపూర్



అది పదివేల జనాభా కలిగిన గ్రామానికి ఒకనాడు తాగునీరు సాగునీరు అందించిన చెరువు. మండు వేసవిలో సైతం గ్రామానికి ఊటబావిలా పనిచేసిన ఆ చెరువు నేడు కబ్జాకు గురైంది. వందల ట్రిప్పుల మట్టితో నిండిపోయింది. రాత్రికి రాత్రి మట్టి పోసి చెరువును పూడ్చేస్తున్నారు. కాపాడాల్సిన నాయకులు అమ్ముడుపోయి వాటాదారులుగా మిగిలిపోయారు. సంరక్షించాల్సిన అధికారులు పర్యవక్షణ కరువై కనిపించకుండా పోయారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా చెరువు మట్టితో నిండిపోయిన అనంతరం అధికారులు రావడం విడ్డూరంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. జగదేవపూర్ గ్రామంలో రెడ్డబోయిన చెరువు (బతుకమ్మ చెరువు) పూర్తి విస్తీర్ణం 18 ఎకరాలు. కొన్ని సంవత్సరాల నుంచి ఈ చెరువు దినదినం కబ్జాకు గురవుతోంది. చెరువులో మట్టి నింపుతూ రియల్ దందా చేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ మధ్యనే 726, 727, 728 సర్వే నంబర్లలో ప్లాట్లను ఏర్పాటు చేసుకోవడానికి వందలాది ట్రిప్పుల మట్టిని చెరువులో నింపారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ శాఖ అధికారులు బుధవారం చెరువును పరిశీలించారు. ఎఫ్‌టీఎల్‌లో మట్టితో నింపినట్లు గుర్తించారు. మట్టిని వెంటనే తొలగించాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాం: డీఈ చందిరామ్

జగదేవపుర్లో గల రెడ్డబోయిన చెరువు 18 ఎకరాలలో విస్తీర్ణం కలిగి ఉందని డీఈ చందిరామ్ తెలిపారు. చెరువుకు రెండు దిక్కుల నుంచి కట్టు కాలువలను సైతం కబ్జా చేశారని తెలిపారు. ఈ చెరువు చుట్టూ ఉన్న ఎఫ్‌టీఎల్ భూముల్లో పట్టాదారులు మట్టితో నింపి అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఎఫ్‌టీఎల్ భూములు పట్టా కలిగి ఉన్నప్పటికీ అందులో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వీలుండదన్నారు. చెరువులో మట్టి పోసి పూడుస్తున్న వారిపై జగదేవపూర్ పోలీస్ స్టేషన్లో, తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. పోసిన మట్టిని తొలగించాలని, చెరువుకు పూర్వ స్థితి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈ అరుణ్ కుమార్, రెవెన్యూ శాఖ ఆర్ఐ నాగరాజు, పోలీస్ కానిస్టేబుల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

గీతంలోని వనరులను వినియోగించుకుని ఎదగాలి

- తొలి ఏడాది విద్యార్థులకు అధ్యక్షుడు ఎం. శ్రీభరత్

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతంలోని విశ్వ శ్రేణి మౌలిక వనరులను వినియోగించుకుని, ప్రణాళికాబద్ధంగా సమయాన్ని వెచ్చించి, ఆసక్తి ఉన్న అంశాలపై దష్టి కేంద్రీకరించి, చదువుతో పాటు ఇతరత్రా కార్యకలాపాలలో కూడా పాల్గొని అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ సూచించారు. ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం, ప్రోవీసీ (క్యాంపస్ లెఫ్ట్) ప్రొఫెసర్ వె.గౌతమరావులతో కలిసి బుధవారం గీతమ్ తొలి ఏడాది ప్రవేశం పొందిన విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహిం చారు. విద్యార్థులు ఎంచుకున్న రంగానికి మించిన పాఠ్యాంశాలను తాము రూపొందించామని, ఇంజనీరింగ్ లో ప్రవేశం పొందిన వారు ఆర్కిటెక్చర్, సామాజికశాస్త్రం, మేనేజ్మెంట్, సైన్స్ పాఠ్యాం శాలను కూడా తమ అభిరుచికి తగ్గట్టుగా చదువుకోవచ్చన్నారు. చేరిన కోర్సుకే పరిమితం కావాల్సిన అవసరం లేదని, తమకు పనికొస్తాయనుకునే వాటన్నింటినీ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కత్రిమ మేథ రాకతో మానవ ఉపాధికి తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నప్పటికీ, ఆ జ్ఞానాన్ని సముపార్జించి, దీనినో గొప్ప సదవకాశంగా మలచుకోవాలని భరత్ సలహా ఇచ్చారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఒడిసి పట్టుకోవాలో ప్రతి విద్యార్థి ఆలోచించాలని ఆయన కోరారు. ఇంటర్మీడియెట్ స్థాయిలో లోపించిన సజనాత్మకత, ఆవిష్కర ణలకు తిరిగి దగ్గరయ్యేలా గీతం బోధన, ఇతరత్రా" కార్యకలా పాలను రూపొందించినట్టు శ్రీభరత్ చెప్పారు. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ వంటి కోర్సు ఇంజనీరింగ్ బ్రాంచ్ ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెబుతు వాటిలోని అవకాశాలను వివరించారు. చదువును మధ్యలో ఆపేసిన స్టీవ్ జాబ్స్, కాలిగ్రఫీలో తన శిక్షణను ఉపయోగించి ఆపిల్ బ్రాండ్ ను నిర్మించడాన్ని ఆయన ఉదహరిస్తూ, తమకు ఇష్టమైన పనిలో నైపుణ్యం సాధించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. గీతమ్ లోని పలు కోర్సులలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులు ఆనందంగా విద్యను నేర్చుకోవాలని, వారి జీవిత ఉద్దేశ్యాన్ని గ్రహించే మార్గాన్ని కనుగొంటారని ఆశిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు.

బంగారు తెలంగాణ అంటే ప్రాణాలు పోవడమా?

టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ వెల్దుర్తి





రెండు రోజుల క్రితం చిన్నారి అక్షర మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దమ్మ గడ్డ తండా పంచాయతీ పరిధిలో హమ్మద్ నగర్ తండాలో చిన్నారి మృతి కారణం రోడ్డు బాగు లేక వాహనాలు రాక ద్విచక్ర వాహనం కదలలేక ఆసుపత్రికి తరలిస్తుండగా బురదలో ముందుకు కదలలేని స్థితిలో ఉండి ఆసుపత్రికి కాల్ సిమవ్వడంతోనే చిన్నారి మృతి చెందిందని అన్నారు. రోడ్డు బాగుంటే వాహనాలు వచ్చేవని, వాహనాలు వస్తే చిన్నారి బతికేదని అన్నారు. రోడ్డు బాగులేకపోవడంతో చిన్నారి మృతి చెందిందన్నారు. గతంలో తాండవాసులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్న మోక్షం లేక రోడ్డు బాగు చేయడంలో చిత్తశుద్ధి లేక ప్రాణాలు పోవడం జరుగుతుందన్నారు. ఈ సంఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. బంగారు తెలంగాణ అంటే ప్రాణాలు పోవడమేనా అని మరోసారి గుర్తు చేశారు. అక్షర కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. అనంతరం మండల పరిధిలో దామరంచకు చెందిన సుజాత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. జలాల్పూర్ తండాకు చెందిన తౌర్య ఇటీవల మృత్యుండగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి పిసిసి ఫిషర్మేన్ కార్యదర్శి తలారి మల్లేష్ సీనియర్ నాయకుడు అన్వేష్ ఎంపిటిసి సభ్యుడు భాస్కర్ గౌడ్ మాజీ సర్పంచ్ గోపియా కౌడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్ సింగ్ కృష్ణారెడ్డి పి ఎస్ సి ఎస్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ శేఖర్ గౌడ అంజయ్య సత్తయ్య పాల్గొన్నారు.

ఎనిమిది మంది సైబర్ నేరస్తుల అరెస్ట్: సీపీ శ్వేత

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



ఎనిమిది మంది సైబర్ నేరస్తులను అరెస్టు చేసినట్లు సీపీ ఎన్.శ్వేత అన్నారు. బుధవారం సీపీ మాట్లాడుతూ ఈ కేసు పరిశోధనలో భాగంగా గజ్వేల్ ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో తొగుట సీఐ కమలాకర్, బేగంపేట ఎస్ఐ అరుణ్, పోలీసు సిబ్బందితో కలిసి 8 మంది నిందితులను అదుపులోకి తీసుకొన్నారన్నారు. వారి వద్ద నుండి 11 మొబైల్ ఫోన్లు, 19 సిమ్ కార్డ్స్, 7 బ్యాంకు పాస్ బుక్స్, 7 ఏటీఎం కార్డ్స్ రికవరీ చేసి నిందితులు కర్మ నవీన్, మహేష్ గౌడ్, కార్తిక్ రెడ్డి, భిక్షపతి, ప్రభాకర్, శివప్రసాద్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డిలను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులు సైబర్ నేరాలలో బాధితుల వద్ద నుండి తీసుకున్న డబ్బులను జల్సాలకు ఖర్చు చేసుకున్నారని తెలిపారు. నిందితులు 19 వేల కాల్స్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడడం జరిగిందని విచారణలో తేలిందన్నారు. ఈ కేసులో ఎవరు ఉన్నా వదిలిపెట్టవద్దని, తదుపరి కేసు పరిశోధనలో భాగంగా సీసీ కెమెరాల పుట్టేజీ, టెక్నాలజీ నిందితులను పట్టుకున్నామన్నారు. 8 మంది నిందితులు సోషల్ మీడియాలో షేర్ చాట్ అమ్మాయిల పేర్లతో ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేసి అశ్లీల ఫోటోలు, న్యూడ్ చార్ట్ ద్వారా యువకులకు వద్ద మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వారిని ఆకర్షించే విధంగా ప్రయత్నాలు చేసి యువ కులు పంపించిన డబ్బులు తీసుకొని సెల్ స్విచ్ ఆఫ్ చేసి సైబర్ నేరాలకు పాల్పడ్డారన్నారు. తొగుట సీఐ కమలాకర్, బేగంపేట ఎస్ఐ అరుణ్, పోలీసు సిబ్బందితో చాకచక్యంగా వ్యవహరించినందుకు సీపీ వారిని అభినందించారు. ఎవరు ఆన్లైన్ లోన్ యాప్ ద్వారా లోన్ తీసుకోవద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలను అరికట్టడం సులభం అవుతుందన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసినా వీడియోలు పంపించిన వారితో ఎలాంటి చాటింగ్ చేయవద్దని చేసి మోసపోవద్దని కోరారు.

పరిసరాల పరిశుభ్రత.. సామాజిక బాధ్యత

నవతెలంగాణ-జహీరాబాద్

పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యత అని సామాజిక ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు ఢిల్లీ వసంత్ అన్నారు. వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే ందుకు కృషి చేయాలన్నారు. మంత్రి హరీశ్‌రావు స్ఫూర్తితో చేపట్టిన స్వచ్ఛ జహీరాబాద్‌లో భాగంగా రెండో రోజైన బుధవారం పట్టణంలోని రామ్‌నగర్, గాంధీనగర్‌లో 'పరిసరాల పరిశుభ్రత - సామాజిక భాధ్యత' కార్యక్రమం నిర్వహిం చారు. కాలనీ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బరూర్ దత్త్రాత్రి ముదిరాజ్, మధినం శివ ప్రసాద్, దినేష్ ముదిరాజ్, కృపవర్దన్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆరేకటిక సమాజం ప్రతినిధులు, కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నాయకులు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తించి పార్టీలోకి వస్తున్న వారికి స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టే బీఆర్ఎస్ వైపు నిలబడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ ఛైర్మెన్ శివకుమార్, గుండప్ప, ఉమాకాంత్ పాటిల్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మెదక్ వెస్ట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రాంతీయ సమన్వయకర్త భీమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీ, బీఈడీ అర్హతలు కలిగి ఉండాలన్నారు. ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో రేపు(శుక్రవారం) ఉదయం తొమ్మిది గంటల నుంచి నిర్వహించే డెమోకు సరైన సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. మెదక్ వెస్ట్ రీజియన్‌లలోని చిట్కుల్‌లో వృక్షశాస్త్రం, కొండాపూంలో వృక్షశాస్త్రం, రసాయన శాస్త్రం, జంతు శాస్త్రం, న్యాల్కల్‌లో భౌతిక శాస్త్రం(పీజీటీ) జహీరాబాద్ వృక్షశాస్త్రం, రాయికోడ్‌లో గణితం (పీజీటీ)సాంఘిక శాస్త్రం(టీజీటీ), నారాయణఖేడ్‌లో భౌతిక శాస్త్రం జేఎల్, గణితం పీజీటీ, హత్నూర. డీఆర్ బిఆర్‌ఏ సిఎస్‌డబ్ల్యూఆర్‌జెసి రసాయన శాస్త్రం 2, వృక్షశాస్త్రం 1లకు ఖాళీలు ఉన్నాయన్నారు.

రక్తదానం చేసిన యువకులకు ప్రశంసా పత్రాలు అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న ఎటిగడ్డ సంగం గ్రామ యువకులను సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. అనిల్ కుమార్ అభినందించి.. ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణ దానంతో సమానమన్నారు. రక్తదానం చేస్తే ఎక్కడ బలహీన పడతామో అని చాలామంది అనుకుంటారని.. అది సరికాదన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరు మూడు నెలలకొకసారి రక్తదా నం చేస్తే.. మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. రక్తదానం చేసిన పి.అనిల్, ఏ.అనిల్, జయవర్దన్, మల్లేశంలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు సిబ్బంది రాజు, విజయ్, సామాజిక కార్యకర్త వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం



నవతెలంగాణ-సంగారెడ్డి

సాహితీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము గురుస్వామి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి వారమైన ప్రతీ బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మోహన్ రావు, శ్రీశైలం గౌడ్, శ్రీశైలం, వెంకన్న, కారం రాధాకృష్ణ, పరమేశ్వర్ గౌడ్, బబ్లు, స్వాములు డ్రీమ్ వెంకట్ పాల్గొన్నారు.

మాజీ సైనికులకు నివాళ్లు..

నవతెలంగాణ-జహీరాబాద్



కార్గిల్ యుద్ధంలో అశువులు బాసిన మాజీ సైనికులకు వివిధ పార్టీల నాయకులు బుధవారం నివాళులర్పించారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని బీదర్ చౌరస్తా వద్ద ఉన్న అమరవీరుల సంస్మరణ స్థూపం దగ్గర సైనికులకు శ్రద్ధాంజలి ఘటించి.. మౌనం పాటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ.. కార్గిల్ యుద్ధంలో దేశం కోసం ప్రాణాలర్పించిన అమర జవానుల వీరత్వం అందరికీ ఉండాలన్నారు. దాన్ని స్ఫూర్తి చిహ్నంగా అమర్ జవన్ స్థూప సాధన కమిటీ జ్ఞాపకంగా జహీరాబాద్లో ప్రతిష్ఠించడం ఒక గొప్ప మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ నిర్వనయ్యా..గోపాల్ అడ్వకేట్, కొండాపురం నర్సిం హులు, అహ్మద్, బరూర్, దత్త్రాత్రి ముదిరాజ్, సిద్ధు రావణ్, వెంకట్, పలింకర్ సంతోష్,కృష్ణ,శ్రీనివాస్, వినోద్, దినేష్, కృపవర్ధన్ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస ట్రైనర్‌గా చంద్రకాంత్



నవతెలంగాణ-కంగ్టి

మండలకేంద్రమైన కంగ్టిలోని లిటిల్ స్టార్ పాఠశాల కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్ వ్యక్తిత్వ వికాస ట్రైనర్‌గా నియమి తులైనట్టు ఇంఫాక్ట్ ఫౌండేషన్ సంస్థ డైరక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు. రెండేండ్ల క్రితం చంద్రకాంత్ గౌడ్ భార్య హేమలత నియమితులవ్వగా.. ఆమె మోటివేషన్‌తో ఆయన కూడా ట్రైనర్‌గా నియమితులైనట్టు నాగేశ్వర్ రావు చెప్పారు. రాచకొండ సైబర్ క్రైం అసిస్టెంట్ కమీషనర్ రామచంద్రుడు, ఇంఫాక్ట్ కోఆర్డినెటర్ మాధవి, మెంటర్ కైలాస్ శ్రీనివాస్‌ల చేతులమీదుగ ప్రశంసా పత్రాన్ని అందించారు. మారుమూల ప్రాంతం నుంచి ట్రైనర్‌గా నియమితులవ్వడం పట్ల తోటి ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

త్వరలోనే గడపగడపకి మిషన్ భగీరథ శుద్ధ జలం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



ప్రతీ ఇంటికి రక్షిత మంచి నీటిని అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని రెండో వార్డు బీసీ కాలనీలో బుధవారం చంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో జరుగుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే గడపగడపకి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంతో మున్సిపాల్టీలో తాగునీటి సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో వార్డు కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు వెంకటయ్య, బాలయ్య, నాగరాజు, చంద్రయ్య, రాజశేఖర్, నాని, శైలేష్, కాలనీ వాసులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కరెంట్‌తో రైతులు జరభద్రం



నవతెలంగాణ-ఝరాసంగం

వర్షాకాలంలో కరెంటు తీగలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ పొలాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి రైతులకు తెలిపారు. ఝరా సంగం మండల వ్యాప్తంగా బుధవారం ఎస్ఐ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. బర్దిపూర్ గ్రామంలో చేపట్టిన అవగాహన కార్యక్రమానికి ఎస్ఐ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షం పడుతున్న సమయ ంలో వ్యవసాయ మోటర్లను ఆన్ చేయొద్దని, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద శబ్దం వస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. వ్యవసాయ పంపు సెట్లను, స్టార్టర్లకు విధిగా ఎర్తింగ్ పెట్టుకోవాలని, ఎల్‌సీ తీసుకోకుండా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు మార్చడం, మరమ్మతులు వంటివి చేయకూడదని రైతులకు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో కరెంటు తీగలతో ఏమాత్రం అజాగ్రత్త వహిస్తే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని రైతులకు హెచ్చరించారు.

ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరిస్తే శాఖాపరమైన చర్యలు

నవతెలంగాణ-సదాశివపేట

ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించి పాఠశాలను నడిపిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి డి అంజయ్య హెచ్చరించారు. వర్షం కారణంగా ప్రభుత్వం రెండ్రోజుల పాటు పాఠశాలకు సెలవులు ఇచ్చినప్పటికీ.. కొన్ని ప్రయివేటు స్కూల్స్ యాజమాన్యం పాఠశాలలు నడిపిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు జిల్లా విద్యాధికారికి చెప్పారు. దీంతో సంబంధిత పాఠశాలపై విచారణ జరిపి రిపోర్టు పంపాలని డీఈఓ ఆదేశించినట్టు అంజయ్య చెప్పారు. ఇలాంటిది మరోసారి జరిగితే ఆ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్తంభాలు.. ప్రాణ సంకటాలు

- వేలాడుతున్న విద్యుత్ వైర్లు
- భయాందోళనలో రైతులు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-వట్‌పల్లి

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అయితే ఏకధాటి వర్షాలకు పలుచోట్ల విద్యుత్ స్తంభాలు ఒకవైపు వంగిపోయి ప్రమాదకరంగా మారాయి. దీనికితోడు పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయకపోవడంతో.. ప్రస్తుతం అవి ప్రాణాలకే ముప్పుల తయారయ్యాయి. ఈ వేలాడుతున్న తీగల గురించి పలుమార్లు విద్యుత్ అధికా రుల దృష్టికి తీసుకెళ్లినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే తప్పా.. పట్టించుకునేలా లేరని అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గొర్రెకల్ గ్రామ నడి వీధిలో జనసంచారం కలిగిన పోలీస్ శేఖర్ ఇంటి సమీపంలో, గొర్రెకల్ శివారులో నిర్మించిన మిషన్ భగీరథ సంపునకు వట్‌పల్లి సబ్ స్టేషన్ నుంచి 11 కెవి విద్యుత్ లైన్ వస్తున్నది. అయితే రోడ్డు పక్కనే గల మంగలి విట్టల్ వ్యవసాయ పొలంలో ఈ వైర్లు వంగుతూ ప్రమాదకరంగా మారాయి. విద్యుత్ అధికారులు ఈ రోడ్డు పక్కనుంచే రాకపోకలు సాగిస్తున్నా.. వారికి ఈ ప్రమాదం కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగితే తప్పు పట్టించుకోరా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం పొంచి ఉన్న ఈ వైర్ల కింద పనిచేయలేమంటూ కూలీలు కూడా రావట్లేదని బాధిత రైతు వాపో తున్నాడు. అదేవిధంగా ముంగె సంగారెడ్డి వ్యవసాయ పొలం వద్ద చౌటకు శివారులో ప్రాణాంతకంగా మారిన విద్యుత్ తీగలను బిగించాలని ఎన్నోమార్లు వేడుకున్నా.. పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. కరెంటు బిల్లులపై ఉన్న ఆసక్తి సమస్యలను పరిష్కరించడంలో విద్యుత్ అధికారులకు లేదని ఆరోపిస్తున్నారు.

లైన్‌మెన్ నుంచి ఏడీఏ వరకు విన్నవించినం



విద్యుత్ వైర్లతో స్తంభాలతో ప్రమాదం పొంచి ఉన్నదని లైన్‌మెన్ మొదలుకొని ఏడీఏ వరకు విన్నవించినా. గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాలతో భయంగా ఉన్నదని చెప్పినప్పటికీ.. ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదు. గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్ నారాయణగౌడ్ చుట్టపు చూపుగా వచ్చి పోతాడే తప్పా.. సమస్యలను పట్టించుకోవడం లేదు.

\- పోలీస్ శేఖర్, గొర్రెకల్ గ్రామస్తుడు



అదనపు ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన పి.అశోక్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీగా పి.అశోక్ బుధవారం భాద్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. కాగా ఉమెన్ సేఫ్టీ వింగ్ హైదరాబాద్‌లో విధులు నిర్వహింన ఆయన.. సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌గా బదిలీపై వచ్చారు.

ప్రారంభమైన మొహరం పండుగ

నవతెలంగాణ-న్యాల్‌కల్

కులమతాలకతీతంగా ఎంతో సంబురంగా నిర్వహించుకనే మొహర్రం పండుగ.. టేకుర్, చెనిగేపల్లి, బసంతపూర్, రేజింతల్, న్యాల్‌కల్, కల్‌బేమల్, మెటల్ కుంటతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పీర్లను మసీదులలో ప్రతిష్ఠించి.. పూలతో ముస్తాబు చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌టౌన్

నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. నారాయణఖేడ్ మున్సిపాల్టీకి చెందిన అంజమ్మ కుమారుడు మాస్టర్ సంతోష్‌కు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.42,500, నాగల్గిద్ద మండలంలోని శాంతినగర్ తాండాకు చెందిన హెమ్లా భార్య హీరాబాయికి రూ.16,000, కల్హేర్ మండలంలోని అలీఖాన్‌పల్లి గ్రామానికి చెందిన గణపతి భార్య సాంనిబాయికి రూ.20,000, ఖేడ్ మండలంలోని పోతన్‌పల్లి(ఎం) గ్రామానికి చెందిన లక్ష్మయ్య కుమారుడు బాలయ్యకు రూ.9,000 సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.



కిక్కిరిసిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్..

ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి 20 రోజుల విదేశీ పర్యటన ముగించుకొని ఈనెల 24న సాయంత్రం తిరిగి వచ్చారు. దీంతో ఆయన్ను కలవడానికి రెండ్రోజుల నుంచి అధిక సంఖ్యల ప్రజలు వస్తుండడంతో నారాయణఖేడ్ క్యాంప్ ఆఫీస్ కిక్కిరిసిపోతున్నది. అధికారులు, సర్పంచులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, బీఆర్ఎస్ యూత్ లీడర్స్, ప్రజలు అధిక సంఖ్యలో ఎమ్మెల్యేను కలవడానికి వస్తున్నారు. రెండో వార్డ్ కౌన్సిలర్ స్వప్న అభిషేక్ శెట్టి, కాలనీవాసులు మాణిక్‌రావు, అధికారులు చందా శ్రీనివాస్, రవి, వార్డెన్ భాస్కర్, యూత్ జైపాల్ యాదవ్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, పార్టీ గ్రామ, మండల అధ్యక్షులు ఎమ్మెల్యేను బుధవారం ఘనంగా సన్మానించారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

నియోజకవర్గంలోని పేద యువతీ యువకులు ఉచిత డ్రైవింగ్ లైసెన్సు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ ఛైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో పలు మండలాలకు చెందిన యువకుల నుంచి బుధవారం డ్రైవింగ్ లైసెన్సుల దరఖాస్తులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 29వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి వీరేశం, పురపాలక సంఘం వైస్ ఛైర్మెన్ చింత గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మైనార్టీ సెల్ యువత అధ్యక్షులు కామెల్. బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు బిట్ల ప్రేమ్‌కుమార్, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సదాశివపేట అభివృద్ధికి కృషి చేస్తా

సదాశివపేట అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని చింతా ప్రభాకర్ అన్నారు. పట్టణ పరిధిలోని పాత ప్రభుత్వాసుపత్రి భవనాన్ని సందర్శించి.. శిథిలావస్థలో ఉన్న ఆ భవనాన్ని కూల్చివేసి నూతన భవనం నిర్మిస్తామన్నారు. అదేవిధంగా సదాశివపేట పట్టణంలోని 26 వార్డుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ కృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న, వైస్ ఛైర్మెన్ గోపాల్, కౌన్సిలర్లు విశ్వనాథం, విద్యా సాగర్‌రెడ్డి, ఇంద్రమోహన్ గౌడ్, రవికు మార్, ప్రకాష్,వీరేశం, మోబిన్, నాశ్రీన్, శ్రీశైలం శివ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్, పండ్ల తోటల పెంపకంపై అవగాహన





నవతెలంగాణ-గుమ్మడిదల

ఆయిల్ పామ్ పండ్ల తోటల పెంపకంపై మండల రైతు వేదికలో బుధవారం అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ సిమ్ముల నరసింహారెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ పి సంజీవరెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యానవన అధికారి పి.శైలజ మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ పెంపకం ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలో అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయిల్ పామ్ తోటలు, పండ్ల తోటల పెంపకం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం రాయితీలు అందిస్తున్నదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పలు రకాల పండ్లకు తీవ్రమైన డిమాండ్ ఉండటంతో రైతులు అటువంటి పండ్లతోటలను పెంపకం ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందచ్చని తెలిపారు. ఆసక్తి గల సన్న, చిన్నకారు రైతులు రాయితీల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ మొగులయ్య, వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : ఆయిల్ పామ్ సాగుపై బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి కీర్తి కృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ రెండు ప్రతిష్ఠాత్మకమైన పథకాలను రూపొందించిందన్నారు. మొదటిది ఆయిల్ పామ్ సాగు, రెండోది ఉపాధి హామీని అనుసంధానం చేస్తూ పండ్ల తోటల పెంపకం అన్నారు. రెండు పంటల కోసం రైతులు దరఖాస్తులు చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, ఎంపీడీవో సత్యనారాయణ, వ్యవసాయ శాఖ ఏవో విజయరత్న పాల్గొన్నారు.

వానొస్తే రాకపోకలు బంద్

- గుంతల మయంగా మారిన రోడ్లతో ప్రయాణీకులకు ఇబ్బందులు
- ఏండ్లుగా ఇదే గోస
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

వర్షాకాలం వచ్చిందంటే చాలు మండలంలోని చాలా రోడ్లు గుంతలతో, బురదమయంగా మారడంతో రాకపోకలు బంద్ చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. గత కొన్నేండ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో వివిధ పనుల మీద ఈ రోడ్డుగుండా వెళ్లాలంటే వాహనదారులకు కష్టంగా మారుతున్నది. హుసేల్లి - గుంజేట్టి వరకు గల 3 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో.. వర్షం కురిసినప్పుడు గుంతలు మొత్తం నీటితో నిండి రాకపోకలు సాగించలేని అధ్వాన పరిస్థితి ఉన్నదని స్థానికులు వాపోతున్నారు. కనీసం పొలం దగ్గరికి కూడా వెళ్లలేని దుస్థితి ఉన్నదదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు అధిక లోడుతో ఇసుక లారీలు సైతం ఇదే రోడ్డు గుండా వెళుతుండడంతో.. రోడ్డు మొత్తం దెబ్బతిన్నదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

రోడ్డు పాడైన విషయం వాస్తవమే. ఈ రోడ్డు మరమ్మతులకు రూ.5 లక్షల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు చేపడతాం.

\- కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ

ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

ప్రజా పంపిణీ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం బలోపేతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. మండలంలోని మునిదేవునిపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బృందం బుధవారం పర్యటించింది. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ... పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులన్నీ చౌక ధరకే ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రత చట్టాన్ని నీరుగార్చేలా చూస్తోందని, పేదలకు రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని నిలిపివేసే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉన్నదన్నారు. ఇది ఎంతమాత్రం సరికాదన్నారు. రేషన్ షాపుల్లో ప్రభుత్వాలు 14 రకాల నిత్యవసర సరుకులు ఇచ్చి పేద ప్రజల్ని ఆదుకోవాలన్నారు. కాగా రేషన్‌ను కేంద్ర ప్రభుత్వ మూసివేసే చర్యలు మానుకోకపోతే పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గోపాల్, నర్సింలు, శ్రీనివాస్, చంద్రయ్య లక్ష్మయ్య, బాలయ్య సత్తయ్య, కిష్టయ్య, వెంకటేశం, కమల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మానేయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యం నుంచి మత్స్య సంపదను రక్షించాలి


నవతెలంగాణ-జిన్నారం



పరిశ్రమల కాలుష్యం నుంచి చెరువు కుంటలను కాపాడుతూ మత్స్య సంపదను సంరక్షించాలని తెలంగాణ రాష్ట్ర ఫిష్ ఫెడరేషన్ ఛైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. మండల పరిధిలోని రాయని చెరువు, గడ్డపోతారం పారిశ్రామిక ప్రాంతంలోని అయ్యమ్మ చెరువును స్థానిక మత్స్యశాఖ సంఘం ప్రతినిధులతో కలిసి బుధవారం ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. ప్రధానంగా పటాన్చెరువు నియోజకవర్గ పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పిన పరిశ్రమల నుంచి శుద్ధి చేయకుండా వదిలి వేస్తున్న రసాయన వ్యర్థాల కారణంగా సమీప ప్రాంతంలోని చేపల చెరువులన్నీ కాలుష్య మయంగా పరిణమి స్తున్నాయన్నారు. తద్వారా మత్స్య సంపదకు తీవ్రంగా నష్టం వాటిల్లి మత్స్యకారులునష్టపోతున్నారన్నారు. ఈ విషయంలో పరిశ్రమల యజమాన్యాలతో పాటు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం మత్స్య సంఘాల అభివృద్ధికి, మత్స్య సంపద పెంపుదలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నదన్నారు. ఫిష్ ఫెడరేషన్ హెల్ప్ లైన్‌లో జిన్నారం, గడ్డపోతారం చెరువుల సమస్య ప్రస్తావన రావడంతో ప్రత్యేకంగా చెరువుల పరిశీలనకు వచ్చినట్టు ఆయన చెప్పారు. గడ్డపోతారం చెరువులో చేపలను వదిలే విధంగా తగిన చర్యలు తీసుకోవాలంటూ ఎడి సతీష్‌ను ఆదేశించారు. అనంతరం జిన్నారం పోసాని కుంట కబ్జాపై ఆరా తీశారు. అంతకుముందు మండల ముదిరాజ్ సంఘం శ్రేణులు ఆయనుకు ఘన స్వాగత పలికి.. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్ అశోక్ ముదిరాజ్, జిల్లా సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, గడ్డపోతారం ఛైర్మెన్ బాలు, నరసింహులు, జిన్నారం మత్స్యశాఖ అధ్యక్షులు మున్ని నరసింహులు, వావిలాల అధ్యక్షులు రమేష్, సింగల్ విండో మాజీ ఛైర్మెన్ మద్దూర్ పటేల్ మాణిక్యరావు,డైరెక్టర్ నల్లూర్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండాపూర్



గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో పంట పొలాలన్నీ నీటితో నిండిపోయాయి. అయితే పంట పొలాల్లో రోజుల తరబడి నీరు నిల్వ ఉండకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి బి.నర్సింహారావు సూచించారు. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో బుధవారం పలు పంట పొలాలను పరిశీలిస్తూ సలహాలు, సూచనలు చేశారు. పంట పొలాల్లో నీళ్ల లేకుండా చూడాలని.. అలాగే మురుగునీరు లేకుండా బయటకు పంపించే ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు ఇలాగే కురిస్తే ఎలాంటి మందులు పిచికారి చేయొద్దన్నారు. వర్షాలు తగ్గాక మొక్క ఎదుగుదల కోసం 25 కిలోల యూరియా 10 నుంచి 15 కిలోల పొటాష్ వేసుకోవాలన్నారు. అధిక వర్షాలతో గడ్డి జాతి కలుపు ఎక్కువ పెరుగుతుందని, అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేర్లు కుళ్ళిపోయి తెగుళ్ల సోకడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని.. దాని నివారణకు కాపర్‌ఆక్స్ క్లోరైడ్ లేదా 1 గ్రామ్ కార్బన్ డిజం లీటర్ నీటికి కలిపి మొక్కలకు మొదలు వద్ద, వారం వ్యవధిలో రెండుసార్లు పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో గణేష్, ఏఈఓ మనోహర్, రైతులు యాదయ్య, అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

టీఎస్‌సీపీఎస్ఈయూ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సదాశివపేట



తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్ఈయూ) ఆధ్వర్యంలో ఈనెల 29న సంగారెడ్డిలో నిర్వహించే 'పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర' కోసం బుధవారం సదాశివపేట పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పోస్టర్లను ఆవిష్కరించారు. 29న ఉదయం 9 గంటలకు సంగారెడ్డిలో పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్ నుంచి టీఎన్జీఓ భవన్ వరకు ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం టీఎన్జీఓ భవన్‌లో సభ కార్యక్రమం ఉంటుందని భాద్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు ప్రకాష్, ప్రవీణ్, మండల బాధ్యులు శివ శంకర్ పాల్గొన్నారు.

సింగిల్ ఫేస్ మోటార్ను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ- చేగుంట

రాష్ట్రంలో గోదావరి జలాల నేను మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండలంలోని ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి మంజూరు చేసిన సింగిల్ ఫేస్ బోర్ మోటార్ను బుధవారం సర్పంచ్ నీరుడి సత్తమ్మ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగుంట మండలంలో మండల పరిషత్ నిధుల నుండి ఇప్పటివరక్కు 25 సింగిల్ బోరు మోటార్లను వివిధ గ్రామాలకు అందించామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, డైరెక్టర్ రఘురాములు, పిఎసిఎస్ చైర్మన్ రాములు, నాయకులు ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ 3 నవతెలంగాణ
గురువారం 27 జులై 2023

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన రమేష్‌ను తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ మోహన్ బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే జిల్లాలో అదనపు కలెక్టర్‌గా భాద్యతలు నిర్వహించి బదిలీపై వెళ్లి తిరిగి ఇదే జిల్లాకు అదనపు కలెక్టర్‌గా(లోకల్‌బాడీస్) ఆయన బదిలీపై వచ్చారు. కాగా జిల్లా కలెక్టర్ కార్యాల యంలో తూప్రాన్ మున్సి పల్ కమిషనర్ మోహన్ సిబ్బం దితో కలిసి వెళ్లి ఆయ నను శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రఘువరణ్, ఆర్ఐ రమేష్, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రజాక్‌పల్లి గ్రామానికి చెందిన రేగుల పరశు రాములు(38) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఆయన సన్నిహితుల ద్వారా బుధవారం బాధిత కుటుంబానికి రూ.5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామస్తులు ధర్మా నాగరాజు, కొండల్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

మత్తడి పారుతున్న మల్కాచెరువు

నవతెలంగాణ - నిజాంపేట

ఎట్టకేలకు నిజాంపేట గ్రామ మల్కా చెరువు మత్తడి పోరడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మల్కా చెరువు మత్తడి మండలంలోనే అతి పెద్దది నిన్న కొట్టిన వర్షానికి రాత్రి నుండి మత్తడి పారుతుంది. గ్రామానికి చెందిన బెస్తవారు చేపలు పట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. దాదాపుగా మండలంలోని అన్ని చెరువులు నిండుకుండలా మారడంతో మండల ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మాజీ జెడ్పీటీసీ పార్టీ మారుతుండనే ప్రచారంతో ఇంటెలిజెన్స్ ఆరా

నవతెలంగాణ రేగోడు

మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ రాజేందర్ పటేల్ మనమరాలి ఫంక్షన్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరైన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటివరకు రాజేంద్ర పాటిల్ బీఆర్ఎస్ పార్టీలో రైతు సమితి మండల అధ్యక్షులుగా పని చేస్తున్నారు. ఇటీవల జరిగిన రాజేందర్ పాటిల్ మనమరాలి ఫంక్షన్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరు కావడంతో రాజేందర్ పాటిల్ బీఆర్ఎస్ పార్టీ నుంచి త్వరలోనే మండలానికి చెందిన మరికొందరు కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. రాజేంద్ర పాటిల్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాడనే ప్రచారంతో ఇంటలిజెన్స్ ఆరా తీస్తోంది.

నందిగామలో శానిటేషన్

నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం నాడు సర్పంచ్ లద్ద ప్రీతి, ఎంపిటిసి సురేష్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టడం జరిగింది. సీజనల్ వ్యాధులు సోకకుండా మురుగు నీరు నిలిచే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ బ్లీచింగ్ పౌడర్ స్ప్రింకింగ్ చేయడం జరిగిందని గ్రామ కార్యదర్శి హరీఫ్ హుస్సేన్ తెలిపారు. గ్రామంలోని ప్రతి వాడలో మురికి నీరు నిలిచిన చోట వేయడం జరుగుతుందన్నారు గ్రామ ప్రజలు తమ ఇంటి ఆవరణలో బయట గాని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనట్లయితే సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు గ్రామస్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పత్తి పంటలో తేమను తగ్గించుకోవాలి

నవ తెలంగాణ టేక్మాల్

భారీ వర్షాల కారణంగా పత్తిలో నీరు నిలిచే అవకాశం ఉందని, నీటిని బయటకు తోలించి ఏమని తగ్గించుకుంటే అధిక దిగుబడి వస్తుందని శంకరంపేట ఏడిఏ రాంప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని పుసంగి గ్రామంలో డాకూర్ వెంకటేశం సాగు చేస్తున్న పత్తి పంటను పరిశీలించిన అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. త్వరగా భూమిలో తేమను ఎతగ్గించటానికి అంతరకృషి చేయాలి. దీని ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు సాధారణ స్థాయికి చేరుకుంటాయి. వర్షాలకు ఆసరా చేసుకుని ఎకరాకు ద్వారా భూమిలో 25 కిలోల యారియా, 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు 5-7 సెం.టి, దూరంలో వేసుకోవాలి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అంతర సేద్యం కాకపోతే 20-25 రోజుల దశలో క్విజిత్ పాప్ ఇథైల్ 400 మి.లీ. పైరిథియోబాక్ సోడియం 250 మి.లీ కలిపి ఎకరాకు పిచికారి చేయడం ద్వారా గడ్డిజాతి వెడల్పాటి కలుపును నివారించవచ్చు. అధిక వర్షాలకు నల్ల నేలల్లో వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయి. గమనించి కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బండిజిమ్ 1 గ్రాము . నీటిలో కలిపి మొక్క మొదళ్ళలో తడపాలి.

మసీదు కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ -చేగుంట

చేగుంట మండల కేంద్రంలో మొహరం సందర్భంగా మసీదు వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారి మహమ్మద్ రఫిక్ ఆధ్వర్యంలో బుధవారం మసీద్ కమిటీ తో కలిపి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మండల మైనార్టీ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అలీ తెలిపారు. గ్లోబల్ రియల్ ఎస్టేట్ వ్యాపారి రఫిక్, మండల మైనార్టీ అధ్యక్షులు మామద్ అలీ, మస్జిద్ అధ్యక్షులు మ హమ్మద్ షకిల్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఖలీల్, నయమతుల్లా, కాలేత్, సాజి త్, అర్ఫత్, ముజాహిద్, హర్షత్, డిష్ రాజు, రాజేష్, శ్రీను, లింగం పాల్గొన్నారు.

శివకుమార్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

నవ తెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ జనరల్ కు కేటాయించినందున. ఆ పదవిని నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామానికి చెందిన. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ కు ఇవ్వాలని కోరుతూ .బుధవారం నర్సాపూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు ,నాయకులు హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయనికి వెళ్లి ఎమ్మెల్యే మదన్ రెడ్డికిని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు శ్రీరాములు ,సామ్య నాయక్ తోపాటు, నాయకులు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి, కౌన్సిలర్ రామచందర్ ,నాయకులు ఆంజనేయులు గౌడ్, నాయకులు కుమ్మరి నాగేష్, ఆంజనేయులు గౌడ్ ,రవి గౌడ్, లక్ష్మీనారాయణ, మాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఆర్టీసీ డీఎంగా సుధా

నవ తెలంగాణ మెదక్ టౌన్

మెదక్ ఆర్టీసీ డిఎంగా సుధా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె మియాపూర్-1 డిపో నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ డిఎంగా పనిచేసిన రవిచంద్ర పరకాల డిపోకు బదిలీపై వెళ్లారు. వీరివురికి ఆర్టీసీ సిబ్బంది, కార్మికులు ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ - మెదక్

పూసల కులాన్ని ఎంబీసీ లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం కోశాధికారి కంచి మధుసూధన్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత ను హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై సీఎం కేసీఆర్ కు సిఫారస్ చేయమని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

కొత్త స్తంభం ఏర్పాటు

నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి పట్టణం 3వ వార్డ్ లో కరెంటు స్తంభం సంఖ్య 334 పగుళ్లు వచ్చి వంగి పోయి ప్రమాదకరం గా ఉందని నవతెలంగాణ రిపోర్టర్ నార్సింగి మండల విద్యుత్ ఏ.ఈ సి.ఎచ్ స్వామి కి గత గురువారం నాడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు పై స్పందించిన ఏ.ఈ స్వామీ బుధవారం నాడు సిబ్బంది ని పంపి కరెంటు స్తంభాన్ని మార్చి కొత్త స్తంభాన్ని అమర్చారు. 3 వ వార్డు సభ్యుడు ఎండీ ఫరీద్, వార్డు ప్రజలు ఏ.ఈ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

మణిపూర్ ప్రజలకు సంఘీభావం

నవ తెలంగాణ రేగోడు

లక్ష వరకు పంట రుణాలను వెంటనే ప్రభుత్వం మాఫీ చేయాలని, అదేవిధంగా రైతుబంధు నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి సర్దార్ అన్నారు. ఐదు ఎకరాల లోపు ఉన్నవారికి రైతుబంధు వేసిన ప్రభుత్వం మిగిలిన రైతు ఖాతాలో రైతుబంధును జమ చేయలేదని మిగిలిన వారికి కూడా పంట పెట్టుబడి సాయం రైతుబంధును వెంటనే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నష్టపరిహారం.. కష్టమేనా!

- నెలలు గడిచినా ఊసేత్తని ప్రభుత్వం
- గత యాసంగిలో అకాల వర్షాలు, వడగళ్లతో 4270 ఎకరాలు నష్టపోయిన రైతులు
- ఎకరాకు రూ.10వేలు చెల్లిస్తామన్న ప్రభుత్వం
- నేటికీ రైతుల ఖాతాల్లో జమకాని సొమ్ము

నవతెలంగాణ-కొల్చారం



గత యాసాంగి లో అకాల వర్షాలు, వడగళ్లతో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం నేటికీ బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రకటించినా ఆ ఊసే లేదు. గత యాసాంగి సీజన్‌లో వరి, పత్తి పంటలు దెబ్బతిని దిగుబడి రాకపోగా రైతులు పూర్తిగా నష్టపోయిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి భరోసా కల్పిస్తూ నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల చొప్పున పంటనష్ట పరిహారం చెల్లిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చింది. ప్రభుత్వ హామీ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేసుకున్నారు. నాటి నుంచి నేటి వరకు పంట నష్టపరిహారం పై ప్రభుత్వం ఎలాంటి జాబితాను విడుదల చేయలేదు. దీంతో నష్టపోయిన రైతులంతా ఆందోళన చెందుతూ నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారు.

కొల్చారం మండలంలో 21 గ్రామ పంచాయతీ లున్నాయి. ఇందులో భాగంగా గత యాసాంగి సీజన్ లో వ్యవసాయ శాఖ అధికారుల నివేదికల ప్రకారం 18వేల ఎకరాల వరి, 2వేల ఎకరాల పత్తి పంటలను రైతులు సాగు చేశారు. ఇందులో వడగళ్ల వానలతో పాటు ఈదురు గాలుల కు మండలంలో 4270 ఎకరాలు పంటనష్టం వాటిల్లినట్లు అధికారులు నివేదికల ద్వారా తెలిపారు. క్షేత్ర స్థాయిలో దెబ్బ తిన్న పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు మూడు విడతలుగా పంట నష్టాన్ని అంచనా వేసి రెండు విడతల జాబితాను ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. మూడో విడత జాబితా ను ఇప్పటికే సిద్ధం గా ఉంచామని అధికారుల నుంచి ఆదేశాలు రాగానే పంప డం జరుగుతుందన్నారు. నష్టపరిహారం పై ప్రభుత్వం నుం చి నేటికీ మార్గదర్శకాలు రాలేదని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఒక్కో రైతు ఎకరానికి రూ.25వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. అయితే ప్రభుత్వం ఇస్తున్న ఎకరాకు రూ.10వేల పరిహారం అందితే రైతులు కొంత మేరకైనా గట్టెక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు.

నేటికీజమ కాని సొమ్ము..

అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.10వేల చొప్పున రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని గతంలో సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీంతో నష్టపోయిన రైతులంతా పరిహారం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఆ 10 వేలు అయినా వస్తే పంట నష్టంలో కొంతమేరైనా పూడ్చు కోవచ్చని రైతులు భావిస్తున్నారు. ఎకరానికి రూ.25వేల నుంచి రూ.30వేల వరకు పెట్టుబడులు పెట్టామని పరిహారం అందకుంటే తీవ్రంగా నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపరిహారం పై స్పష్టతనిచ్చి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం



మండలంలో అకాల వర్షాలతో జరిగిన పంట నష్టానికి సంబంధించిన సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందజేశాం. పంట నష్టం పై మూడు దఫాలుగా నమోదు చేసుకున్నాం. రెండు దఫాల నివేదికలను ఇప్పటికే అందజేశాం. మూడవ దఫా నివేదికను సిద్ధం చేసి ఉంచాం. ప్రభు త్వ ఆదేశాలు రాగానే పంపిస్తాం. మండలంలో 4270 ఎకరాల పంటనష్టం జరిగింది. ఇందుకు సంబంధించి దాదా పు 5350 మంది రైతులు నష్టపోయినట్లు తేలింది. పరిహారం పై ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు ఇప్పటి వరకు రాలేదు.

\- స్వేత కుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మెదక్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద 2023-24 సంవత్సరానికి గాను పండ్ల తోటల పెంప కానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ఆధ్వర్యంలో ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, సాంకేతిక సహాయకులకు ఉదయం 10 గంట లకు హార్టికల్చర్ ప్లాంటేషన్‌పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులు పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి చూపాలన్నారు. కుటుంబ సభ్యులను కలిపి 5 ఎకరాలలోపు ఉన్న పట్టాదారులు, ఉపాధి జాబ్ కార్డు కలిగి న వారు, బోరు బావి కలిగి ఎలక్ట్రిసిటీ ఉన్నవారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు రైతు దరఖాస్తు పత్రం, పట్ట పాసుబుక్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డు, ఉపాధి జాబ్ కార్డ్, పాన్ కార్డు జిరాక్స్, మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, గ్రామపంచాయతీ తీర్మానంతో గ్రామ పంచాయతీ సెక్రటరీ లేదా ఏఈఓ లేదా ఎపిఓలకు ఈనెల 31 వరకు అందజేయాలన్నారు. మామిడి, జామ, నిమ్మ దానిమ్మ, సీతా ఫలం, మునగ, కొబ్బరి (గట్ల వెంబడి మాత్రమే), డ్రాగన్ ఫ్రూట్(కేవలం అర్థ ఎకరా మాత్రమే), సపోటా, అయిల్ పామ్, బత్తాయి, అల్లనేరేడు వంటి పండ్లను పెంచాల్సి ఉంద న్నారు. తోటలు పెంచుకోవడానికి గుంతలు తీయుటకు, మొక్కలు నాటడానికి, మొక్కకు ఊత కర్ర కట్టడానికి, మొక్క కొనుగోలుకు, ఎరువులు వేయడానికి, నెలనెల పర్యవేక్షణ చేయుటకు, ఇలా 1 నుంచి 3 సంవత్సరాకు యాజమా న్యా నికి డబ్బులు వందశాతం ఉపాధి హామీ నుంచి ఇస్తార న్నాం 'ు. ఉద్యానవనశాఖ ద్వారా మైక్రో ఇరిగేషన్ ఉంటుందన్నారు.

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాల ఎంతగానో ఉపయోగపడతాయని.. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియ దర్శిణి అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా.. వాటిని సంరక్షించుకోవడం చాలా ముఖ్యమన్నారు. మండలంలోని రంగాయ ఎపల్లి, చెట్లగౌరారం గ్రామ శివారులో గల ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ నలభై సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా.. బుధవారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏర్పాటు ఒక్కో కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన గ్రామాలు కావడంతో ఇక్కడికి ఇతర రాష్ట్రాల నుంచి అనేక మంది కార్మికులు, ప్రజలు వస్తుంటారన్నారు. వారిని గుర్తించడంతో పాటు గ్రామాల్లో నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అలాగే ప్రతీ ఒక్కరు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. రోడ్డుపై వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, కారులో అయితే సీట్ బెల్ట్‌ను పెట్టుకోవాలని దాంతో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకునే ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ శ్రీదర్, మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, సర్పంచ్‌లు నర్సయ్య, నాగభూషణం, ఉపసర్పంచ్‌లు శ్రీహరిగౌడ్, నవీన్, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, మనోహరాబాద్ ఎంపీటీసీ పొట్టోల్ల లత వెంకట్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, నాయకులు ఇమాంపురం శేఖర్‌గౌడ్, ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమ ఏజీఎం ప్లాంట్ ఇంచార్జ్ శన్ముఖేశ్వర్‌లతో పాటు పరిశ్రమ ప్రతినిధులు, అధిక సంఖ్యలో నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బిచ్చగాడి కంటే అధ్వానంగా సఫాయి కార్మికుడి జీవితం

న్యాయం జరిగే వరకు సమ్మెను విరమించొద్దు

కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ/తూప్రాన్‌రూరల్(మనోహరాబాద్)



తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుడి జీవితం బిచ్చగాడి కంటే దుర్భర స్థితికి చేరుకున్నదని తీన్మార్ మల్లన్న అన్నారు. సమస్యల పరిష్కారానికి ఇరవై రోజులుగా సమ్మె చేపడుతున్నా.. కనీసం వారి సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి రాకపోవడం సిగ్గుచేటన్నారు. మనోహరాబాద్ మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బుధవారం తీన్మార్ మల్లన్న మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిగ్నల్‌ల వద్ద గంట సేపు బిచ్చమెత్తుకునే వారు కూడా నెలకు రూ.30 వేలు సంపాదిస్తున్నారని.. కానీ గ్రామ పంచాయతీ కార్మికులు నెల రోజులు పనిచేస్తే కేవలం తొమ్మిది వేల రూపాయలు ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభు త్వం గ్రామ పంచాయతీ కార్మికులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వకుండా అవమాన పరుస్తున్నదన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ వద్ద క్వార్టర్లను నిర్మించి ఇవ్వాలని అలాగే వారికి రూ.19 వేల వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను విరమించొద్దని.. వారికి 'తీన్మార్ మల్లన్న టీం' అండగా ఉంటుందని భరోసానిచ్చారు. గ్రామాల్లో కార్మికులు లేకుంటే గ్రామమంతా కంపు కొడుతుందని.. అయినప్పటికీ ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికల న్యాయమైన కోరికలను తీర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు రేయిన్ కోట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు యాదగిరిగౌడ్‌తో పాటు మండలంలోని నాయకులు, 17 గ్రామ పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అందోల్ పెద్ద చెరువు పరిశీలన



నవతెలంగాణ జోగిపేట

అందోల్-జోగిపెట్ పురపాలక సంఘం పరిధిలోనీ పెద్ద చెరువును అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, కమిషనర్ తిరుపతి, ఇరిగేషన్ ఏఈ మజార్‌లు బుధవారం పరిశీలించారు. భారీ వర్షాలతో చెరువు నిండుకుండలా మారడంతో.. లోతట్టు ప్రాంతాలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. చెరువు అలుగు వద్ద పరిశీలించారు. చెరువులో నీటి వరద ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాలరులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆర్డీవో కార్యాలయంలో ఉన్న హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

పనివేళల మార్పు ఉత్తరులు ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-కంగ్టి



ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలు మారుస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. అయితే పాఠశాలల పనివేళల మార్పు సరికాదని టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షులు అంజయ్య, ప్రధానకార్యదర్శి స్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. పాఠశాలల సమయం ఉదయం 9గంటల నుంచి 9.30కి మార్చడం అశాస్త్రీయమన్నారు. పనివేళలు మార్చాలంటే నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి.. తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరించిన తర్వాతే నిర్ణయించాలన్నారు. విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన తరువాత కూడా.. అభిప్రాయ సేకరణ లేకుండా నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఎలాంటి అభిప్రాయ సేకరణలు లేకుండా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

బాక్సింగ్ కిట్స్ బహుకరణ



నవతెలంగాణ-జహీరాబాద్

అల్గోల్ మైనార్టీ గురుకుల విద్యార్థులకు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మహిఉద్దీన్ బుధవారం బాక్సింగ్ కిట్స్ మెటీరియల్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తానూ ఫుట్‌బాల్ క్రీడకారుడినని.. తనకు క్రీడల పట్ల ఆసక్తి, అభిరుచి తెలుసన్నారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంపొండడంతో పాటు క్రమశిక్షణ గల పౌరులుగా ఎదుగుతారన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన బాక్సింగ్ కృత్యాలను తిలకించి ప్రశంసించారు. ఇలాంటి ప్రతిష్టాత్మకమైన బాక్సింగ్ క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు ప్రిన్స్‌పాల్స్ కే.ఎస్.జమీల్ , జే.రాములు, బాక్సింగ్ ట్రైనర్ కోచ్ మేజర్ మాజిద్‌తో పాటు బోధన బోధనేతర సిబ్బందిని అభినందిచారు. మైనార్టీ గురుకు లాల్లో ఇలాంటి మంచి అవకాశాలను దక్కించుకొని అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన



నవతెలంగాణ-జహీరాబాద్

పామాయిల్ సాగుతో రైతులు అధిక ఉత్పత్తి, లాభాలు సాధించవచ్చు అని ఏఈఓ ప్రదీప్ అన్నారు. జహీరాబాద్ రంజోల్ రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు కోసం ప్రభుత్వం అనుమతిని ఇచ్చిందన్నారు. గోద్రెజ్ ఆగ్రోవేట్ కంపెనీకి సంగారెడ్డి జిల్లాలో పామ్ ఆయిల్ తయారీ కంపెనీ మొదలు పెట్టడానికి అనుమతిని కూడా ఇచ్చిందన్నారు. 2023-24కి గాను సంగారెడ్డి జిల్లాకు ఐదువేల ఎకరాలను లక్ష్యంగా కేటాయించిందన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను సబ్సిడీలో సరఫరా చేస్తారన్నారు. ఆ రైతులకు డ్రిప్‌ను కూడా సబ్సిడీలో ఇస్తారన్నారు. నాలుగేండ్ల వరకు అంతర పంట వేసుకోవడానికి సబ్సిడీ ఇస్తారన్నారు. కాగా ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు పత్రంతో పట్టా పాస్ బుక్, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, 3 పాసోపోర్టు సైజు ఫోటోలను అం దజేయాలన్నారు. సంబంధిత ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారిని గాని, వ్యవసాయ విస్తరణ అధికారిని గానీ, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి కే వెంకటేశ్వర్లు, ఆడిషనల్ డైరెక్టర్ ఎమ్‌ఏ సత్తార్, ఉద్యాన అధికారి అనుషా రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, రైతులు నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, బద్రీశ్వర్, జగనాథ్‌రెడ్డి, రామారావు, ఫిరోజ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

గత పది రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని.. ఎకరాకు రూ.20,000 నష్ట పరిహారం అందజేయాలని తెలంగాణ మంజీరా రైతు సమైక్య అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం సమైక్య కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. వర్షాలకు పత్తి, పెసరు, మినుములు, మక్క జొన్నలు, సోయా వంటి వివిధ రకాల పంటలు నీట మునిగి పాడైపోయాయన్నారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు గ్రామ గ్రామాన తిరిగి నష్టపోయిన పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసి.. ఎకరానికి రూ.20,000 నష్టపరిహారాన్ని అందించాలన్నారు. అదేవిధంగా మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల సాయం అందజేస్తామన్న సీఎం కేసీఆర్ హామీ ఏమైందన్నారు. ఈ సమావేశంలో సంఘశెట్టి, రవీందర్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరప్ప, జ్ఞానోబా, రాములు, మహేష్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి నీలం మధు సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కొడకంచి గ్రామానికి చెందిన పోతారం లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ వెంటనే స్పందించి రూ.5000 ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ మేరకు బుధవారం ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యుల బృందం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మయ్య కుమారుడు దశరథ్‌కు సదరు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడకంచి ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల బృందం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ మాచునూరి వెంకటేష్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌లో ప్రజలకు రక్షణ కరువు

నవతెలంగాణ-మెదక్

బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ లో ప్రజలకు రక్షణ కరువైందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్, వ్యవసా య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు. మణి పూర్ రాష్ట్ర ప్రజలకు సంఘీభావంగా బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలను వివస్త్రలు చేసి ఊరేగించి, హత్యలు అత్యా చారాలు జరగడం అమానవీయమైన చర్య అని, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలన్నారు. గత కొన్ని నెల లుగా మణిపూర్ రాష్ట్రంలో కొన్ని తెగల మహి ళల పై జరుగ ఎతున్న దాడులు, లైంగికదాడులపై కేంద్ర ప్రభుత్వం పట్టిం చుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లకు మతపరమైన రంగు అంటి స్తున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఆ రాష్ట్ర బీజేపీ ముఖ్యమంత్రి ఇలాంటి సంఘటనలు సర్వసాధారణ ఘటనగా పేర్కొనడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో కులం, మతం, దేశభక్తి పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతూ తినే తిండి పైన, కట్టుకునే బట్టల పైన ఆంక్ష లు విధిస్తూ ఎస్సీ, ఎస్‌టి, బిసి, మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని దాడులు, హత్యలు మానభంగాలు చేస్తున్నారని ధ్వజ మెత్తారు. మహిళలను హింసించి చంపిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామిక వాదులంతా బిజేపి దుశ్చర్యలను ఎండగట్టాలని, రాబోవు రోజుల్లో బీజేపీకి రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొయినుద్దీన్ రాజిరెడ్డి, గీత, లచ్చగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాల వికాస్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన నీరు

నవతెలంగాణ-చేగుంట

బాలవికాస్ ఆధ్వర్యంలో నీటి శుద్ధీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన నీటిని అందిస్తున్నారని చేగుంట మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఉల్లి తిమ్మాయపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో బుధవారం నీటి శుద్ధికరణ పథకం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక సర్పంచ్ నీరుడి సత్తమ్మతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ సమిష్టిగా ఉండి గ్రామానికి బాలవికాస నీటి శుద్ధికరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషమన్నారు. వాటర్ ప్లాంట్ల సీనియర్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే కాక, ఇతర రాష్ట్రాల్లో కూడా బాలవికాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మెదక్ జిల్లాలో 60, చేగుంట మండలంలో 10 బాలవికాస నీటి శుద్ధికరణ కేంద్రాలను ఏర్పాటు చేశామని, నీటి శుద్ధీకరణ యంత్రం రూ, నాలుగు లక్షల వరకు ఉంటుందని, అందులో 20శాతం కట్టాలని తెలిపారు. ఈ వర్షాకాల సీజన్లో నేటి శుద్ధికరణ నీరు తాగడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఏరియా కోఆర్డినేటర్ సంపత్, జలవికాస్ సూపర్వైజర్ కనకరాజు, పిఎసిఎస్ చైర్మన్ రాములు, డైరెక్టర్లు సత్యనారాయణ, ఐత రఘురాములు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కె. సంతోష్, రాజారాం, నిరుడి ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తెగిన రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-జిన్నారం



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని జిన్నారం నల్తూరు ప్రధాన రహదారి లక్ష్మీపతి గూడెం చౌరస్తాకు సమీపంలో తెగిన రోడ్డుకు అధికారులు బుధవారం మరమ్మత్తు కార్యక్రమాలు చేపట్టారు. నల్తూరు నుండి జిన్నారం ప్రధాన రహదారికి వచ్చే మార్గంలో రోడ్డుకు కొద్ది భాగం గుంటలాగా తెగిపోయిన నేపథ్యంలో అధికారులు జెసిబిలు ట్రాక్టర్లు సాయంతో గుంటను పూడ్చారు. ఈ మరమ్మతు కార్యక్రమాలను డీఎల్‌పిఓ జిన్నారం మండల ప్రత్యేక అధికారి సతీష్ రెడ్డి, జిన్నారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు, రోడ్లు భవనాల శాఖ జే ఇ రామరాజు, మండల ఎంపీఓ సంతోష్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నల్తూరు సర్పంచ్ జనార్ధన్, పంచాయతీ సెక్రెటరీ రానా కుమార్, పలువురు గ్రామస్తులు, యువకులు అధికారులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ చెరువు మత్తడిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు మత్తడి పడుతుండటంతో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మత్తడిని బుధవారం పరిశీలించారు. కురుస్తున్న భారీ వర్షాలతో ఎల్లమ్మ చెరువు నుండి మత్తడి సాగుతుంది. ఎల్లమ్మ చెరువు నీటిని చూసేందుకు కట్ట పైకి పర్యటకులు వస్తున్నారు దీంతో మున్సిపల్ చైర్మన్ ఏలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజశేఖర్ , వైస్ చైర్మన్ ఐలెని అనిత రెడ్డి ,కౌన్సిలర్స్ పున్న లావణ్య , చిత్తారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-నంగునూరు

ఎన్నికల ముందు రైతులకు ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని వైఎస్సార్ టీపీ జిల్లా కార్యదర్శి ఏళ్ళ తిరుపతి రెడ్డి ఆరోపించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ పెట్టుబడుల కోసం తీసుకున్న లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పిన హామీ అమలు కావడం లేదన్నారు.వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడం లేదని వాపోయారు, ఆంధ్రప్రదేశ్ లాగా పంటలకు ఇన్స్ రెన్స్ చెల్లిస్తే కంపెనీ వారే నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించేవారన్నారు.ధనిక రాష్ట్రమని చేప్పుకోవడం తప్ప రైతులకు చేసింది ఏమి లేదన్నారు. ఎకరానికి ఐదు వేల రైతు బంధు చెల్లిస్తామని హామీ కూడా పూర్తిగా అమలు కావడం లేదన్నారు. కొందరికే రైతు బంధు డబ్బులు జమ చేసిందని ఆరోపించారు.ఎన్ని ఎకరాలు ఉన్న అన్ని ఎకరాలకు రైతు బంధు డబ్బులంటూ ప్రచారాలకే పరిమితమవుతోందన్నారు. ఇప్పటికైనా రైతుబంధు డబ్బులు అందరికీ జమ చేయకుంటే వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

సఫాయి కార్మికుల వేతనాలు పెంచే వరకూ సమ్మె















నవతెలంగాణ-తొగుట

సఫాయి కార్మికుల వేతనాలు పెంచే వరకూ సమ్మె విరమించే ప్రసక్తే లేదని ఆ సంఘం మండల అధ్యక్షుడు మస్కురి శంకర్ అన్నారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 21వ రోజుకు చేరుకుంది. ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్మికులు ఉరి తాళ్లకు వేలాడుతూ నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలను సఫాయి కార్మికులు ప్రతి రోజూ పరిశుభ్రంగా చేస్తేనే బంగారు తెలంగాణ సాధ్యమౌతుందని అన్నారు. రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతున్న ప్రభుత్వం గ్రామంలో అనేక విధాలుగా పని చేస్తున్న కార్మికుల వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో, ఇద్దరి జీతంతో నలుగురు పంచుకోవాలని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తక్కువ వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేక పోతున్నామని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, సీఎం కేసీఆర్ తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సపాయి కార్మికులు నర్సింలు, బాల్ రాజు, భిక్షపతి, స్వామి, చంద్రం, లచ్చయ్య, మల్లేశం, యాదగిరి, మల్లయ్య, రాజమణి, శ్యామల, పద్మ, కనకవ్వ, మైసవ్వ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

తమ సమస్యలను పరిష్కరించాలని ఇరవై ఒక్క రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తంచేశారు. చేర్యాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు పంతం రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను క్రమబద్ధీకరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు చేపట్టిన నిరవధిక సమ్మెను ఆపేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి. ఐలయ్య,ప్రశాంత్,భిక్షపతి, బాబు మల్లవ్వ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

గత 21 రోజులుగా తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె కొనసాగిసాతున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, గురువారం తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి కదందొక్కుతామని గ్రామ పంచాయతీ కార్మికులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 21వ రోజు కొనసాగింది. మండలంలోని అయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని నిరసిస్తూ వర్షంలోనూ చెవులు మూసుకుని నిరవధిక సమ్మె చేపట్టారు. నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నరసవ్వ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు 21 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని ఆరోపించారు. స్థానిక మంత్రి పారిశుద్ధ్య పనులు చేయడం ఆపి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. కేవలం ప్రచార ఆర్భాటాల కోసమే చెత్త వేరవేసే కార్యక్రమం చేపట్టారన్నారు. చేతనైతే పారిశుద్ధ్య నిర్వహణ కార్మికులు చేసే పనులన్నీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య, పిల్లి రవీందర్, బెల్లం బాలయ్య, ఇప్పల శేఖర్, అంకని పరుశరాములు, ముంద్రాతి కనకయ్య, సిద్దన్నపేట మల్లయ్య, రాజగోపాల్ పేట మల్లయ్య, మండల కార్యదర్శి నీల కలవ్వ, పెర్మని పోశవ్వ, కందికట్ల యాదవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. కొండపాకలో కార్మికులు సమ్మె కొనసాగించారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి

స్వచ్ఛభారత్ పేరుతో గ్రహమాల్లో గ్రామపంచాయతీ కార్మికుల తో ప్రజాప్రతినిధులు, అధికారులు వెట్టిచాకి చేయించుకుంటున్నారు కానీ వేతనాలు అందించడంలో ప్రభుత్వం తీరంగా విఫలమైతుందని సిఐటియు మిరుదొడ్డి మండల కార్యదర్శి మద్దెల అంజయ్య, గ్రామపంచాయతీ కార్మికులు సురేందర్ లు అన్నారు. గత 21 రోజు నుండి పంచాయితీ కార్మికులు సమ్మె చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదని మండిపడ్డారు. పంచాయతీలో కరోబర్ గా పనిచేస్తున్న వారిని బిల్లు కలెక్టర్ గా నియమించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 18వేల రూపాయల అందించాలని అన్నారు. నిత్యవసర ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని అన్నారు పంచాయతీ కార్మికులకు ప్రతి ఒకరికి చెప్పులు బట్టలు నూనెలు సర్కులను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు లక్ష్మణ్ నరసవ్వ పోచయ్య రాములు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు వెంకటచారి పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ముట్టడికి జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు కదిలి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె 21 రోజుకు చేరుకుంది. గజ్వేల్ ఐటీసీ వద్ద జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల భారీ వర్షంలో కూడా కొనసాగుతుందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని గత 21 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే అంతవరకు సమ్మె కొనసాగుతుంది అన్నారు. ఏళ్ల తరబడి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారిని పేర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈనెల 27 న నిర్వహిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ ముట్టడి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మహాలక్ష్మి, బెజగామ స్వామి ,నాంపల్లి, నాగరాజు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కలిసిన పౌరసరఫరాల అధికారి



నవతెలంగాణ-సిద్దిపేట్ కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో పౌర సరఫరాల అధికారి జి. తనూజ బాధ్యతలు చేపట్టిన అనంతరం బుధవారం కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలి మొక్క అందజేశారు. నిర్మల్ జిల్లా పౌర సరఫరాల అధికారిగా పని చేసి బదిలీపై జిల్లాకు వచ్చారు. ఇదివరకు పనిచేసిన సి.హెచ్ బ్రహ్మారావు మెదక్ జిల్లా పౌర సరఫరాల అధికారిగా బదిలీ అయ్యారు.

మన ఊరు మన బడిపై కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

గజ్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న మన ఊరు మన బడి పథకంపై బుధవారం కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో చేపడుతున్న పాఠశాలల అభివృద్ధి పనులను రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా చేయాలని సూచించారు. ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి, మేజర్ మైనర్ (కిటికీలు, డోర్లు, స్లాప్, ఫ్లోర్) రిపేర్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్, ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు(రన్నింగ్ వాటర్), కిచెన్ షేడ్, సంపూ పూర్తి చేశాకే మిగతా ప్రహరీ, అదనపు తరగతి గదులు, భోజనశాల పనులు పూర్తి చేయాలన్నారు. మైదానంలో నీరు నిలిచే చోట ఇంకుడుగుంతలు కట్టాలన్నారు. గజ్వేల్ అర్బన్ పరిధిలోని పాఠశాలల పనులను పర్యవేక్షించి త్వరగా పూర్తయ్యేలా చూడాలని గజ్వేల్ మునిసిపల్ కమిషనర్ గణేష్‌కు సూచించారు. సమావేశంలో డీఆర్డీఏ పిడి చంద్రమోహన్ రెడ్డి, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఈడబ్ల్యుఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వదేశానికి చేరుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకునికి ఘనస్వాగతం



నవతెలంగాణ-చేర్యాల

విదేశీ పర్యటనను ముగించుకొని బుధవారం తెలంగాణకు చేరుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్యకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, చేర్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి,కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ లు సూటిపల్లి బుచ్చిరెడ్డి, కొంగరి గిరిధర్, యూత్ నాయకులు ఏర్పుల మహేష్, పచ్చిమడ్ల సాయి, భిక్షపతి ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన మొండి సంపత్ (23) ఇటీవల హైదరాబాదులో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు,ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైఎస్ ఎంపీపీ బాల్ రెడ్డి ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి,రూ. 18. వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, అనంతరం ఉమ్మడి మెదక్ డీసీసీబీ డైరెక్టర్ ములుగు బట్టు అంజిరెడ్డి ,రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని ఇవ్వగా గ్రామ సర్పంచ్ మొండి బాగ్యలక్ష్మీ,జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ బాలరాజులు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కనకయ్య, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, వార్డు సభ్యులు శ్రీశైలం,యాదగిరి, గీసు మల్లేశం, పర్శరాములు, బీఆర్ఎస్ నాయకులు చిన్న రెడ్డి తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-తొగుట

సీఎం రిలీఫ్‌ఫండ్‌తో నిరుపేదలకు ఆర్థిక సహకారం అందుతుందని సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సజీదా బేగం రూ.42500 సీఎం రిలీఫ్ పండ్ చెక్కు పంపి ణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్,ఏఎంసి డైరెక్టర్ బిక్కనూరి సంతోష్ యాదవ్,యూత్ అధ్య క్షులు భాను,షోషల్ మీడియా కన్వీనర్ గణేష్, బీఆర్ఎస్ నాయకులు కొంగరి కర్ణాకర్,తగరం మల్లే శం, గౌస్ ఉన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్‌ను పురస్కరించుకుని వీరజవాన్‌లకు గుర్తుగా మొక్కలను నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి సుమారు ఐదు మొక్కల చొప్పున నాటాలని సూచించారు. మొక్కల పెంపకంతో పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ప్రాణవాయువు లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మణ్, జోనల్ చైర్మన్ దొమ్మాట జగన్‌రెడ్డి, కోశాధికారి తిప్పారపు నాగరాజు, ఎంజీఎఫ్ సీనియర్ సభ్యులు డాక్టర్ తిరుపతిరెడ్డి, లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యులు పేర్యాల సుధాకర్‌రావు, నీల రవీందర్, గంగం సంతోష్‌రెడ్డి, ఖమ్మం వెంకటేశం, మ్యాకల సురేందర్‌రెడ్డి, జాలిగాం రాజు, గ్రామస్థులు రేపోజు కనకయ్య, వేల్పుల రాజయ్య, పొన్నాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళిత అధికారిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

దళిత అధికారిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలనీ, వివిధ దళిత, ప్రజా సంఘాల నాయకులు తొగుట మండలం చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలుకి హితవు పలికారు. దళిత అధికారిపై అసత్య ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తూ సిద్దిపేటలో దళిత ప్రజా సంఘాల నేతలు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నేతలు పెర్క పర్శరాములు, ఉమేష్, శ్రీకాంత్, ఎల్లేష్, ఆనంద్, శేఖర్, మధు మాట్లాడుతూ తొగుట మండల ఏపివో కిషన్ సక్రమంగా తన విధులు నిర్వర్తిస్తున్న కూడా చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు కుల అహంకారంతో దళిత అధికారిపై నిరాధార ఆరోపణలు చేశాడని మండిపడ్డారు. దళిత అధికారి కిషన్ ని ఎంపిడిఓ డ్రైవర్‌గా పని చేస్తున్నాడని చిల్లరమల్లర మాటలు మాట్లాడటం ఆయన కుల అహంకారానికి నిదర్శనమన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనుల పర్యవేక్షణ కై ఇద్దరు అధికారులు ఒకే వాహనంలో వెళ్తున్న క్రమంలో , ఏపీవో కిషన్ ఎంపీడీవో వయస్సు రీత్యా పెద్ద వాడు కావడం, తన పైస్థాయి ఆఫీసర్ కావడంతో మాత్రమే గౌరవంతో వాహనం నడిపి ఉండవచ్చు కానీ ఒక అధికారిని కించపరిచే విధంగా ఏపీవో ని ఎంపీడీవో డ్రైవర్ అని మాట్లాడాన్ని దళిత ప్రజా సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తక్షణమే తప్పుడు ఆరోపణలు చేసిన చందాపూర్ సర్పంచ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో ఇదే చందాపూర్ సర్పంచ్ తన గ్రామంలో చేసిన అభివృద్ధి ఏంటో ,ఆయన చరిత్ర ఏంటో బయటపెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, దళిత బహుజన ఫ్రంట్, డీఎస్పీ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే క్రైస్తవ మైనార్టీ అభివృద్ధి



నవతెలంగాణ- గజ్వేల్

భారత రాష్ట్ర సమితి పార్టీతోనే క్రైస్తవ మైనార్టీల అభివృద్ధి జరుగుతుందని క్రైస్తవ భవన్‌లో యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ గజ్వేల్ మార్కెట్ డైరెక్టర్ బి.యస్.రూబెన్ అన్నారు. బుధవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ అన్ని వర్గాలను సమానంగా చూస్తూ సెక్యులర్ భావాలు కలిగిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధువు ఇచ్చి దళితుల కుటుంబాలో బీసీ బందు ఇచ్చి బీసీ కుటుంబాలను వెలుగులు నింపి ఇప్పుడు మైనారిటీల కొరకు క్రైస్తవ కుటుంబాలలో వెలుగులు నింపడానికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మైనార్టీ కుటుంబాలకు కుట్టు మిషన్లు క్రిస్టియన్ మైనార్టీల పేద కుటుంబాల కొరకు లక్ష రూపాయల స్కీమును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్.కి క్రైస్తవ సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రధాని అయి ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి పదములో తీసుకొచ్చిన విధముగా భారతదేశాన్ని కూడా అభివృద్ధి పదములోనికి తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన కోరారు .కేసీఆర్ సంకల్పం నెరవేరాలని కోరుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ.టి. యాకోబు వైస్ ప్రెసిడెంట్ రెవ. యస్. క్రిస్టఫర్ ట్రెజరర్ రెవ.యం. జయంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన (సీఎంఆర్ఎఫ్) చెక్కులను దుబ్బాక పురపాలిక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. రూ.7 లక్షల 50 వేల విలువగల 21 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే వెంట బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్,పార్లమెంట్ కన్వీనర్ చింత సంతోష్ కుమార్,జిల్లా సీనియర్ నాయకులు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి,పలువురు నాయకులు, ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ - సిద్దిపేట : స్థానిక హనుమాన్ నగర్ రెండో వార్డులో గోవిందరాం మహేందర్ మరణించిన విషయం తెలుసుకుని, వారి కుటుంబానికి కుమ్మరి తరుపున ఆత్మ ధైర్యం అందించి, వారికి ఆర్థిక సహాయంగా రూ.5 వేలను కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో అందించారు. నాయకులు దరిపల్లి చంద్రం, తరిగొప్పుల రాంచంద్రం, దరిపల్లి శ్రీను, దరిపల్లి ప్రసన్న, మహేష్, వెంకటేష్, భిక్షపతి పాల్గొన్నారు.

జర్నలిస్టులను విస్మరిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు చేసిన కృషి మరువలేనిదని, అలాంటి జర్నలిస్టులను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం సిద్దిపేట బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆకాంక్షలతో, ఎన్నో ఆశలతో రాష్ట్రాన్ని సాధించుకున్నామని, కానీ జర్నలిస్టుల కల నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో, స్వరాష్ట్రంలో జర్నలిస్టులు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి ఇబ్బందులను ఎదుర్కొని, చాలీచాలని జీతాలతో జీవితాన్ని నెట్టుకుంటూ వస్తున్నారని ఆవేదన చెందారు. స్వరాష్ట్రం వస్తే తమ బతుకులు బాగుపడతాయని ఎదురుచూసిన జర్నలిస్టులకు నిరాశే మిగిలింది అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో అప్పుడెప్పుడో సిద్దిపేటలో జర్నలిస్ట్ లకు హౌసింగ్ బోర్డ్ లో ఇండ్ల స్థలాలు ఇచ్చారని,కానీ ఇప్పటివరకు దశాబ్దాలు గడుస్తున్నా కూడా జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించలేదని మండిపడ్డారు. హుస్నాబాద్ లో ఏ విధంగా అయితే జర్నలిస్టు కాలనీ కోసం స్థలం కేటాయించారో అదేవిధంగా సిద్దిపేటలో కూడా జర్నలిస్టుల కాలనీ కోసం స్థలం కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేటలో దాదాపు రెండు సంవత్సరాల క్రితం ఒక జర్నలిస్టు ఆరోగ్య సమస్యలతో మరణించాడని ఆ కుటుంబానికి ఇచ్చిన హామీ మాటలకే పరిమితమైందని విమర్శించారు. జర్నలిస్టులకు మంచి వైద్య సౌకర్యం అందించే హెల్త్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు తమ తమ ఆరోగ్యం విషయంలో ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని ఆందోళన చెందారు. జిల్లాలోని జర్నలిస్టులు అందరికీ రూ.20 లక్షల బీమా చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇకనైనా కొంతమందికే కాకుండా జర్నలిస్టులు అందరికీ ఇండ్లు కేటాయించి, హెల్త్ కార్డులు ప్రభుత్వం అందివ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఉపేందర్ రావు, కోడూరి నరేష్, శివకుమార్, నరసింహారెడ్డి, గోనె మార్కండేయులు, తొడుపునూరి వెంకటేశం, సురేష్, వేణు, శ్రీనివాస్, నవీన్ రెడ్డి, హేమంత్ పాల్గొన్నారు.

ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-తొగుట

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడు తూనే కార్యకర్తలను కంటికి రెప్పలా కపడుకుంటానని ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కాన్గల్ గ్రామానికి చెందిన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదవరెడ్డి గారి బాస్కర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బాస్కర్ రెడ్డిని ఎంపీ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ దుబ్బా క నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతూనే కార్యకర్తలను కంటికి రెప్పలా కపడుకుంటానని భరోసా కల్పించారు.బీఆర్ఎస్ పార్టీ, ఎంపీ ప్రభా కర్ రెడ్డి తోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు భాస్కర్ రెడ్డి అభి ప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తోగుట వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి చెర్మెన్ దోమల కొమురయ్య,ఎంపిటిసి కొమ్ము శరత్, నాయకులు లక్ష్మారెడ్డి,ఐలయ్య,అభిత్ పాల్గొన్నారు.

జాగృతి సేవలు అభినందనీయం



నవతెలంగాణ-కొండపాక

జాగృతి యువజన సంఘం సేవలు అభినందనీయమని వైస్ ఎంపీపీ దేవీ రవీందర్ అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని దుద్దెడ జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ 24వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు కాసాని బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేవి రవీందర్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సేవకు గమ్యం ఎంచుకోకుండా ముందుకు సాగడం ప్రశంసనీయమన్నారు. ప్రతి ఏటా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం అంతఃకరణ శుద్ధితో సేవ చేయడం అభినందనీయం అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు యువజన సంఘాలకు జాగృతి ఫ్రెండ్స్ ఆదర్శంగా నిలుస్తుంది కొనియాడారు. కాగా దుద్దెడ గ్రామానికి చెందిన హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు వైద్యుల పవన్ కళ్యాణ్ , మైలారం అజయ్ కుమార్లు బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు కైవసం చేసుకున్న సందర్భంగా వారిరువురికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 20 గ్రాముల వెండి పథకంతో పాటు నగదు ముట్టజెప్పారు. ఇది ఇలా ఉండగా స్థానిక ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు విద్యార్థులు ఇద్దరికీ తల రెండు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కాగా అంతకుముందు కార్గిల్ అమరవీరులకు కొవ్వొత్తులు వెలిగించి సంఘ సభ్యులతో పాటు అతిథులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్, ఎంపీటీసీ గురజాడ బాలాజీ, పిఏసిఎస్ మాజీ చైర్మన్ మంచాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెద్దాంకుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అనంతల నరేందర్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ మల్లమారి రవీందర్, చంద్రబాను సంఘ సభ్యులు వడ్లకొండ శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, నరహరి ,నాగరాజు, హరీష్ ,వెంకటరమణ మల్లేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-వర్గల్

సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో భాగంగా. సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా జె.బాలకిషన్ , ప్రధాన కార్యదర్శి గా డ్యాగ నవీన్ కుమార, మహిళా అధ్యక్షురాలుగా వరలక్ష్మి(కేజీబీవీ వర్గల్), ఉపాధ్యక్షులుగా బి.రఘురాం, పి.రాజ్యలక్ష్మి. ఎం. యాదగిరి, సహాయ కార్యదర్శిగా టి రాజు. కే సద్గుణ. ప్రచార కార్యదర్శిగా ఎల్ రమేష్. కోశాధికారిగా కరుణాకర్. ముఖ్య సలహాదారులు. తోట వెంకటరెడ్డి. ఎం.అశోక్, కార్యవర్గ సభ్యులు గా. శేఖర్ స్వామి, దయానంద్,క్రాంతి కుమార్ లను స్టేట్ కమిటీ వారి ఆధ్వర్యంలో నియమించారు. అనంతరం ఎస్ ఎస్ ఏ అన్ని విభాగాలలో పని చేస్తున్నటువంటి వారికి సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని బుధవారం రోజు కలెక్టర్, మరియు డీఈఓ లకి వినతి పత్రం అందజేశారు.

సీఎం కేసీఆర్‌వి మాయమాటలు



నవతెలంగాణ-మిరు దొడ్డి

తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళితులకు మూడేకరాల భూమి ఎక్కడ ఇచ్చారో ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పాలని కాంగ్రెస్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో వీఆర్ఏల వారసత్వం ఉన్నవారికి వీఆర్ఏలను తొలగించి అసలుదారకు మాత్రమే అందించడం పట్ల వీఆర్ఏలు రోడ్డుపై ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకపక్ష పాలన చేయడం సరికాదని మండిపడ్డారు. ప్రజలకు ఎలాంటి మేలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక జీ ఒ లు విడుదల చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలపై భారం వేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఏకపక్ష పాలన చేయకుండా వీఆర్ఏలకు వారసత్వం వాటాను అందించేలా కృషి చేయాలన్నారు. లేనియెడల కాంగ్రెస్ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారసత్వపు వీఆర్ఏలు మేకల నాగరాజు, నర్సింలు, ఐలయ్య ,రాములు ,కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు అందుబాటులో ఉండాలి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటూ సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్ళవద్దని విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యవసాయ, తదితర పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని, శిథిలావస్థలోని ఇండ్లలో ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్ప ప్రజలు బయటకి వెళ్లకూడదని సూచించారు.

రైతుబీమాలో నామినీ మార్పునకు 31 వరకు గడువు



నవ తెలంగాణ-దుబ్బాక

రైతుబీమా కు సంబంధించి కొత్త, పాత లీస్టులో రైతుల వివరాలు, వారి నామినీలను సరి చేసుకోవడానికి, ఇతర మార్పులు చేర్పులకు ఈనెల 31 వరకు గడువు ఉందని, మండలంలోని రైతులు తమ పరిధిలోని ఏఈఓ లను సంప్రదించాలని దుబ్బాక మండల వ్యవసాయ అధికారి ఎం.ప్రవీణ్ కుమార్ సూచించారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డు,మండల పరిధిలోని హబ్షిపూర్ ,గంభీర్ పూర్ గ్రామాల్లో "వెద సాగు,డ్రమ్ సీడర్ పద్ధతి"లో సాగు చేస్తున్న వరి పంటలను,ఆయా గ్రామాల్లో పంట నమోదు ప్రక్రియను మంగళవారం పరిశీలించడం జరిగిందన్నారు.ప్రతి రైతు తప్పనిసరిగా తమ పంట వివరాలను ఏ.ఈ.ఓ ల వద్ద నమోదు చేయించుకోవాలని సూచించారు.ఆయన వెంట ఏఈఓ లు రేణుక,మహేష్,సురేందర్,రైతుబంధు సభ్యులు ఉన్నారు.

మహిళలకు రక్షణ కల్పించలేని ప్రధాని రాజీనామా చేయాలి

- సీపీఐ ఆధ్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-చేర్యాల:

మణిపూర్ రాష్ట్రంలో హింసకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని, హింసను అదుపు చేయలేని మణిపూర్ ముఖ్యమంత్రి, ప్రధాని మోడీ తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు. ఆ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను, అల్లర్లను నిరసిస్తూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని అంగడి బజారు జాతీయ రహదారిపై నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ హింసకు ఆ రాష్ట్ర బిజెపి సీఎం బీరేణ్ సింగ్, ప్రధాని నరేంద్రమోడీలే కారణం అని అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా ఇలాంటి హింసలు, మహిళలపై క్రూరమైన దాడులు జరగడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులకు ఉరి శిక్ష విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈరి భూమయ్య, మండల కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, గుడెపు సుదర్శన్, ఈరు మల్లయ్య, నంగి కనకయ్య, సిద్దిరాం భద్రయ్య, కర్రె సత్తయ్య, కొమ్మరాజుల తిరుపతి, కొలిపాక రాములు, మల్లవ్వ, రాజవ్వ, సత్తవ్వ, ప్రమీల, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ లైసెన్సులతో పాటు రూ.2 లక్షల ఇన్సూరెన్స్



నవతెలంగాణ- దుబ్బాక

తన వద్ద దరఖాస్తులు చేసుకున్న వారికి 'ఒరిజినల్ లైసెన్స్' లతో పాటు "రూ.2 లక్షల ఇన్సూరెన్స్" ను చేయిస్తానని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు హామీ ఇచ్చారు. తన సొంత ఖర్చులతో ఏడాదిపాటు రూ.2 లక్షల ఇన్సూరెన్స్ ను చేయిస్తానని, ఆ తర్వాత దాన్ని రెన్యువల్ చేసుకోవచ్చన్నారు. ఇది ఎవరికి రాని ఆలోచన అని, దుబ్బాక నియోజకవర్గ ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని చేయాలని సంకల్పించానని స్పష్టం చేశారు. మంచి లక్ష్యంతో చేస్తున్నానని ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లైసెన్సుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి లర్నింగ్ లైసెన్సులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఇప్పటివరకు 12,689 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.తమకు ఎప్పుడు వస్తుందోనని కలత చెందవద్దని,స్లాట్ బుకింగ్ చేస్తున్నామని,దశలవారీగా అందరికి లర్నింగ్ లైసెన్స్ లను అందజేయడం జరుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్,సీనియర్ నాయకులు ఎస్ఎన్ చారి,చింత సంతోష్ కుమార్,కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి,సుంకోజి ప్రవీణ్ కుమార్ పలువురున్నారు.

గజ్వేల్‌లో రోడ్లు తప్ప సీఎం చేసింది ఏమీ లేదు

- నర్సారెడ్డికే గజ్వేల్ అసెంబ్లీ టికెట్
- టీపీసీసీ మాజీ అధ్యక్షులు హనుమంతరావు



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్‌లో రోడ్లు తప్ప ప్రజల బతుకులు ఎక్కడ మారలేదని టీపీసీసీ మాజీ అధ్యక్షులు హనుమంతరావు అన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల్లో గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఒరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. గజ్వేల్ నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేసే అవకాశం లేదని, 2023 ఎన్నికల్లో గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈసారి ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలుపుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023లో తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు న్యాయం చేయని బీజేపీ అధికారం ఇస్తే బీసీ అభ్యర్థికి ముఖ్యమంత్రి చేస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ధరణిని ఎత్తివేస్తామని చెప్పారు. మహిళా గర్జన కార్యక్రమాలు తెలంగాణలో చేపట్టబోతున్నామని ఆయన పేర్కొన్నారు. దళిత బంధులో 30 డబుల్ బెడ్ రూమ్‌లలో 20 శాతం బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. సమావేశంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, స్థానిక నాయకులు గుంటుక శ్రీనివాస్, నక్క రాములు, శ్రీనివాస్ రెడ్డి, రాజు, మల్లారెడ్డి, శివారెడ్డి, వహీద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

29న ట్రస్మా ఎన్నికలు

- ట్రస్మా అధ్యక్షులు మల్లారెడ్డి



నవతెలంగాణ - సిద్ధిపేట

ట్రస్మా జిల్లా బాడీ గడువు తీరినందున, నూతన బాడీ ఎన్నిక కోసం ఎలక్షన్లు ఈ నెల 29న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో స్కూల్.లో నిర్వహించనున్నట్లు ట్రస్మా అధ్యక్షులు మల్లారెడ్డి తెలిపారు. సిద్ధిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రస్మా సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ ఎలక్షన్లలో అన్ని పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొనాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న పేద ఉపాధ్యాయులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. చాలాకాలంగా ప్రవేటు పాఠశాలలో పనిచేసి వయసు పైబడిన వారికి ప్రత్యేక పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ట్రస్మా సభ్యులు హనుమంత రెడ్డి, సత్యం, సంపత్ కుమార్, భగవాన్ రెడ్డి, రమేష్, సికిందర్, బాలకృష్ణ, శ్రీకాంత్, సంపత్, సంతోష్ కుమార్, పవన్ రెడ్డి పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ వేగవంతం పెంచాలి: కలెక్టర్



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గొర్రెల పంపిణీ పథకంపై జిల్లా కలెక్టర్ అధికారులతో బుధవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ సీఈవో, ఏపీడి, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పి జగత్ కుమార్ రెడ్డి, సహాయ సంచాలకులు డాక్టర్ రవి కుమార్ పాల్గొన్నారు.

డోలారోహణ కార్యక్రమానికి హాజరు



నవతెలంగాణ-తొగుట

మండలం జప్తింగారెడ్డిపల్లి గ్రామంలో మంగలి భాను ప్రసాద్ కుమారుని డోలారోహణ కార్యక్రమా నికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపీపీ గాంధారి లతా నరేం దర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కం స్వామి, జిల్లా నాయకులు విజయపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవో సంఘం నూతన కమిటీ



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి, సహ అధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలో ఉద్యోగాలు అందరూ కూడా బాగా పనిచేయాలని , ఉద్యోగులకు ఏ సమస్య ఉన్నా కూడా అసోసియేషన్ తమ దృష్టికి తీసుకొస్తే దాని పరిష్కారం దిశగా ఆలోచిస్తామన్నారు. సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి జిల్లా అని, జిల్లాలో ఉన్న ఉద్యోగులందరూ బాగాపనిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ టీఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షులు నరేష్, కార్యదర్శి నగేష్, సిద్దిపేట యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శశిధర్, పవన్ కుమార్, కలెక్టరేట్ సహాధ్యక్షులు సుమన్ ,కోశాధికారి సాయి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, మెడికల్ ఫోరంఅధ్యక్షులు శ్రీధర్, ఉపేందర్, హరీష్, రత్నమ్మ, నాగజ్యోతి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న ప్రాథమిక పాఠశాల

- బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ పూర్తిగా నీటితో నిండిపోయి చెరువును తలపిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. బుధవారం ఆయన విలేకరులుతో మాట్లాడుతూ మనఊరి మనబడిలో నిధులు మిగిలి ఉన్నప్పటికీ పాఠశాల ఆవరణలో పనులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. తేలికపాటి వర్షానికే పాఠశాల ఆవరణ పూర్తిగా నీటితో నిండిపోతుందని విద్యార్థులు ఎలా వస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. మన ఊరు మనబడిలో లక్షల రూపాయలతో కేవలం ప్రహరి గోడలకు కలర్లు వేస్తే సరిపోదని పాఠశాల ఆవరణలో గుంతలు కూడా పూడ్చాలని కోరారు. మనఊరు మనబడి పేరుతో పాఠశాలకు మెరుగులు దిద్దడమే తప్పా అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వం మిగులు నిధులు మంజూరి చేసి పాఠశాల అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిద్ది పేట

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు 2023 ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కొరకు ప్రభుత్వ/జిల్లా పరిషత్/ టి ఆర్ ఈ ఐ ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పాఠశాల సంచాలకులు ఇచ్చిన సూచనలను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత మండల విద్యాధికారులకు ఆగస్టు ఒకటిలోగా తమ ప్రతిపాదనలు సమర్పించాలని, ప్రతిపాదనలు సమర్పించుటలో ఒరిజినల్, జిరాక్స్ కాపీలు ఇవ్వాలని సూచించారు. మండల విద్యాధికారులు తమకు అందిన ప్రతిపాదనలు, తన వ్యాఖ్యలతో సహ ప్రతిపాదనలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆగస్టు 1న అందించాలని తెలిపారు. ప్రదానోపాధ్యాయులు బోధనలో 15 సంవత్సరాల అనుభవం కలిగివుండాలనీ, ఉపాధ్యాయులు బోధనలో 10 సంవత్సరాల అనుభవం కలిగివుండాలనీ, టి ఆర్ ఈ ఐ ఎస్ ప్రిన్సిపల్ బోధనలో 15 సంవత్సరాల అనుభవం కలిగివుండాలనీ, పిజిటిఎస్/టిజిటిఎస్ బోధనలో 10 సంవత్సరాల అనుభవం కలిగివుండాలనీ తెలిపారు.

భారీవర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కోహెడ సర్పంచ్ పేర్యాల నవ్య



నవతెలంగాణ-కోహెడ

మండలంలో గత కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని కోహెడ గ్రామ సర్పంచ్ పేర్యాల నవ్య దేవెందర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితి కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ పాత పెంకుటిల్లులు, రేకుల షెడ్డులలో నివాసం ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తప్పని పరిస్థితులలో ప్రయాణం చేయాల్సివస్తే తప్ప ఇతర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు. భారీ వర్షాల కారణంగా చెరువులు, కుంటలు నిండి మత్తడులు దుంకే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పొలాలలో పనిచేసేటపుడు సెల్ ఫోన్లను వాడవద్దని సూచించారు. వర్షపు నీటిలో రోడ్లపై నీరు నిలిచి వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉన్నందున వాహనదారులు జాగ్రత్త వహించాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నందున నివాస ప్రాంతాలలో చెత్త పేరుకు పోనీయకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలని కోరారు.

హాఫ్ మారథాన్ రిజిస్ట్రేషన్లకు 27 వరకు అవకాశం



నవతెలంగాణ -దుబ్బాక

సిద్ది పేట లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై ఆగస్టు 6న ఉదయం 5 గంటలకు నిర్వహించ తలపెట్టిన "హాఫ్ మారథాన్" పరుగు పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాలోని ఆసక్తి కలిగిన యువతీ యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈనెల 27 సాయంత్రం 6 గంటల వరకు గడువు పొడిగించినట్లు దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ మున్నూరు కృష్ణ తెలిపారు. 5 కే, 10 కే, 21 కే రన్ విభాగాల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు క్యాష్ ప్రైజ్ అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లా మంత్రి హరీష్ రావు, సీపీ, కలెక్టర్, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులతో పాటుగా జిల్లాలోని యువతీ, యువకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు అధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్లు వెల్లడించారు.దుబ్బాక సర్కిల్ పరిధిలోని ఆసక్తి కలిగిన వారు %https://shm.iq301.com% లో ఈనెల 27 సాయంత్రం 6 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా కొమ్మూరి రాజిరెడ్డి



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులుగా కొమ్మూరి రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం నంగునూరు మండలం నర్మట గ్రామంలో ఈ నియామకావు పత్రాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాల కృష్టారెడ్డిల చేతుల మీదుగా రాజిరెడ్డికి అందించారు. అనంతరం దేవులపల్లి యాదగిరి కృష్టారెడ్డిలు మాట్లాడుతూ రానున్నది రైతు రాజ్యం గల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని రైతులు ధీమాగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ముస్త్యాల యాదగిరి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, గందమాల యాదగిరి, జంగిటి శ్రీనివాస్,వాసిని దేవేందర్, గోపాల్ రెడ్డి,అఙ్గార్,బందారం నర్సింలు,మెట్టు కిరణ్, సాయి,వడ్లకొండ పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

సోలిపేట కుటుంబానికి ప్రాధాన్యతనివ్వాలి



నవతెలంగాణ-దుబ్బాక

దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం,బిఆర్ఎస్ కు చేసిన సేవలు, ప్రజల్లో ఆయనకున్న ఆదరణను సీఎం కేసీఆర్ గుర్తించాలని బిఆర్ఎస్ చిట్టాపూర్ గ్రామ మాజీ అధ్యక్షుడు పెంటి కిషన్ నేత కోరారు. బుధవారం దుబ్బాకలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సర్వేల్లో సోలిపేట కుటుంబీకులే ముందున్నారని రాబోవు ఎన్నికల్లో సోలిపేట కుటుంబీకులకు ఎమ్మెల్యే టికెట్ ను కేటాయించాలని సీఎం కేసీఆర్,బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ను విజ్ఞప్తి చేశారు.

హనుమంతరావును సన్మానించిన హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట: ఏ ఐ సి సి మాజీ జాతీయ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు కరీంనగర్‌లో జరిగిన బిసి సమావేశానికి హాజరై తిరిగి హైదరాబాద్‌కు వెళుతున్న క్రమంలో సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ, పీసీసీ రాష్ట్ర నాయకులు గంప మహేందర్, సిద్దిపేట రూరల్ కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, సాయి ప్రతాప్ ఆయనకు స్వాగతం పలికి సన్మానం చేశారు. హన్మంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు గురుంచి ప్రతి ఒక్కరు ఈ 4 నెలలు పూర్తి సమయం పార్టీకి కేటాయిం చి, ప్రజల వద్దకు వెళ్లాలని సూచించినట్లు తెలిపారు.


మొక్కల సంరక్షణ బాధ్యత అందరిది



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పట్టణ పరిధిలో నాటిన మొక్కల సంరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలో 6, 7వ వార్డులోని నాగులమ్మ రోడ్‌లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రోడ్డుకు పశువులు, మేకలు ఎక్కువ తిరుగుతాయనీ, ప్రజలు ఈ మొక్కలను కాపాడేందుకు తమ వంతు సహకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్స్ పున్న లావణ్య స , చిత్తారి పద్మ, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

హలో మాదిగ.. చలో హైదరాబాద్



నవతెలంగాణ-నంగునూరు

హలో మాదిగ చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నంగునూరు మండల ఇంచార్జి కందికట్ల రాజు మాదిగ పిలుపునిచ్చారు. మాదిగల విశ్వరూప మహాసభ ఆగస్టు రెండో వారంలో జరుగుతుందన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నంగునూరు గ్రామంలో కుల పెద్దలను కలిశామన్నారు. ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్ లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇచ్చామన్నారు. దండోరా ఉద్యమం చేపట్టి 29 సంవత్సరాలు అవుతుందని అప్పటి ముఖ్య మంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ కార్డు వచ్చిందన్నారు. మందకృష్ణ మాదిగా పోరాట ఫలితమేనని అన్ని కులాల వారికి ఉపయోగపడిందన్నారు.ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ తృతీయ దశలో ఉందని కేంద్ర ప్రభుత్వంతోని తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధం కావాలన్నారు. కేంద్రంపై మన పోరాటాన్ని ఉద్యమాన్ని చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దేవులపల్లి భూమయ్య మాదిగ, దేవేందర్ మాదిగ, మల్లేశం మాదిగ, శంకర్ మాదిగ, రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నీటిని తొలగించిన సర్పంచ్



నవతెలంగాణ-మర్కుక్

పదిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో బుధవారం బస్ స్టాండు వద్ద ఉన్న ప్రధాన రహదారి చెరువులా మారింది. దీంతో వాహనదారుల రాకపోకలకు అంతరాయం కలిగింది. గ్రామ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు వెంటనే సహాయక చర్యలు చేపట్టి నీటి నిల్వను లేకుండా జేసీబీ ద్వారా కాలువ తీయించి అంతర్గత పైప్ లైన్ ఏర్పాటు చేసి ,పెద్ద మురికి కాలువ గుండా కోణం చెరువులకు వెళ్లేలా చేసారు.వెంటనే సమస్యను తీర్చిన సర్పంచ్ ను గ్రామస్తులు అభినందించారు.

మంత్రి సహకారంతో యువతకు డ్రైవింగ్ లైసెన్సులు



నవ తెలంగాణ - సిద్దిపేట

మంత్రి హరీశ్ రావు తన సొంత ఖర్చులతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించే కార్యక్రమంలో బాగంగా 5వ వార్డ్ కి చెందిన 150 మంది అభ్యర్థులకు ఉచిత లైసెన్సు లను ఇప్పించినట్లు వార్డు కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ మెంబర్ ఇర్షద్ హుస్సేన్, సిద్దిపేట పట్టణ టిఆర్ఎస్ యువజన అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు రజినీకాంత్ రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు.

వర్షాలతో దెబ్బతిన్న పెంకుటిల్లు



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో రాధారం శోభకు చెందిన ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు బుధవారం పెంకుటిల్లు పాక్షికంగా కూలిపోయింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా నానిపోయి పెంకుటిల్లు కూలిపోయిందని, బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని గ్రామస్థులు కోరారు.